RNI : APTEL / 2023 / 89152

షణ్ముఖ

# వెలుగు

ప్రతి వార్త వెలుగు వైపు

తెలుగు దినపత్రిక

YEAR HAPPY WORK ANNIVERSARY...

సంపుటి : 2 సంచిక : 47 ఎడిటర్ & పబ్లిషర్ : ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్ సోమవారం 6 జనవరి 2025 పేజీలు 8 : వెల 5/- ఒంగోలు

VOLUME : 02 ISSUE : 47 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE Monday 6 january 2025 PAGES : 8 PRICE : 5/-

# ఎమ్మెల్యేలకు సర్వే టెన్షన్

- టీడీపీ ఎమ్మెల్యేల ఆరు నెలల పని తీరు ఎలా ఉందో తెలుసుకోవడంపై ఫోకస్
- చంద్రబాబు..ఎప్పుడు అధికారంలో ఉన్నా అధికారులు, ఎమ్మెల్యేలు, మంత్రులు అందరి పనితీరుపై ఆరా తీస్తూనే ఉంటారు.
- గత ప్రభుత్వం లాగా ఎమ్మెల్యేలు తప్పులు చేస్తే ఊరుకునేది లేదని చంద్రబాబు వార్నింగ్ ఇస్తున్నారు
- నాయకులు నిత్యం ప్రజలకు, కార్యకర్తలకు అందుబాబులో ఉండాల్సిందేనని అన్నారు.
- మంత్రుల పనితీరు సరిగా లేదని సీఎం ప్రధాన ఆరోపణ.



విజయవాడ

చంద్రబాబు.. సీఎం మాత్రమే కాదు.. ఓ సీఈఓ అని చాలా మంది చెబుతూ ఉంటారు. ఆయన ఎప్పుడు అధికారంలో ఉన్నా అధికారులు, ఎమ్మెల్యేలు, మంత్రులు అందరి పనితీరుపై ఆరా తీస్తూనే ఉంటారు. వారి పనిలో ప్రొగ్రెస్ గురించి నిత్యం తెలుసుకుంటూనే ఉంటారు. ప్రజెంట్ ఆయన టీడీపీ ఎమ్మెల్యేల ఆరు నెలల పని తీరు ఎలా ఉందో తెలుసుకోవడంపై ఫోకస్ చేశారు. ప్రజలకు ఎంఖీా కాల్స్ చేసి ఎమ్మెల్యేలు ఎంత వరకు అందుబాటులో ఉంటున్నారో తెలుసుకుంటున్నారు. పనితీరు బాగుంటే ఒకటి .. పర్వాలేదు అనిపిస్తే రెండు .. బాగోకపోతే మూడు ప్రెస్ చెయ్యాలని కోరుతూ ప్రజలకు కాల్స్ వెళ్తున్నాయి. పల్నాడు జిల్లా పెదకూరపాడు నియోజకవర్గం నుంచి ఈ సర్వే మొదలైంది. గత ప్రభుత్వం లాగా ఎమ్మెల్యేలు తప్పులు చేస్తే ఊరుకునేది లేదని చంద్రబాబు వార్నింగ్ ఇస్తున్నారు. నాయకులు నిత్యం ప్రజలకు, కార్యకర్తలకు అందుబాబులో ఉండాల్సిందేనని అన్నారు. గతంలో టికెట్ ఇచ్చే సమయంలోనే చంద్రబాబు ఈ కాల్స్ ద్వారానే అభ్యర్థులను ఎంపిక చేశారు. ఇప్పుడు ప్రజల నుంచి, కార్యకర్తల నుంచి పాజిటివ్ ఫీడ్ బ్యాక్ రావాల్సిందేనని ఆయన తేల్చి చెప్పారు. దీంతో సర్వేల్లో ఎలాంటి ఫలితాలు వస్తాయో అని - మిగతా3లో



## గత ప్రభుత్వం తప్పిదం వల్లే
# జైల్లో ఈ పరిస్థితి

విశాఖ సెంట్రల్ జైల్‌లో గంజాయి

హోం మంత్రి అనిత తనిఖీలో గుర్తింపు

గత ప్రభుత్వం తప్పిదం వల్లే జైల్లో ఈ పరిస్థితి

త్వరలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తాం

హోం మంత్రి వంగలపూడి అనిత వెల్లడి

విశాఖ:

రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత ఆదివారం ఉదయం విశాఖ సెంట్రల్ జైల్‌ను సందర్శించారు. జైల్లో ప్రస్తుత పరిస్థితి గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం హోంమంత్రి మాట్లాడుతూ.. విశాఖ సెంట్రల్ జైల్లో గంజాయి సరఫరా ఆరోపణలు వచ్చాయని, పూర్తి స్థాయిలో విచారణ చేస్తున్నామన్నారు. గత ప్రభుత్వం తప్పిదాల వలనే విశాఖ సెంట్రల్ జైల్లో ఇలాంటి పరిస్థితి వచ్చిందని, ఖైదీల రక్షణే ముఖ్యమని అన్నారు. ఇటీవలే జైల్లో సెల్ ఫోన్లు బయటపడ్డాయని, సెల్ ఫోన్లు బయటపడిన చోట కూడా - మిగతా3లో

# కమలానికి సేనాని ఎవరు?

- సంక్రాంతి తర్వాత రాష్ట్ర పార్టీ అధ్యక్షుడ్ని ప్రకటించాలనే ఆలోచన చేస్తోంది హైకమాండ్.
- సెకండ్ వీక్‌లో కొత్త అధ్యక్షుడ్ని ఎంపిక చేయాలని భావిస్తోంది.
- అధ్యక్ష పీఠం కోసం నలుగురు నేతలు పోటీపడుతున్నారు
- దక్షిణాదిలో తన ఉనికి మరింత పెంచుకునేందుకు తీవ్ర ప్రయత్నాలు చేస్తోంది బీజేపీ హైకమాండ్
- పార్టీలో బలమైన ట్రాక్ రికార్డు ఉన్న నాయకుడి కోసం వెతుకుతోంది.



విజయవాడ

బీజేపీలో దేశవ్యాప్తంగా సంస్థాగత ఎన్నికలు జోరుగా సాగుతున్నాయి. జనవరి మొదటి వారానికి ఈ అంకం ముగియనుంది. సెకండ్ వీక్‌లో కొత్త అధ్యక్షుడ్ని ఎంపిక చేయాలని భావిస్తోంది. సంక్రాంతి తర్వాత రాష్ట్ర పార్టీ అధ్యక్షుడ్ని ప్రకటించాలనే ఆలోచన చేస్తోంది హైకమాండ్. అధ్యక్ష పీఠం కోసం నలుగురు నేతలు పోటీపడుతున్నారుదక్షిణాదిలో తన ఉనికి మరింత పెంచుకునేందుకు తీవ్ర ప్రయత్నాలు చేస్తోంది బీజేపీ హైకమాండ్. పార్టీలో బలమైన ట్రాక్ రికార్డు ఉన్న నాయకుడి కోసం వెతుకుతోంది. - మిగతా3లో



## బీజేపీకి ఒక్క ఛాన్స్ ఇవ్వండి

- దేశ రాజధానిని అభివృద్ధి చేయగలిగే పార్టీ ఒక్క బీజేపీయే
- మనం 2025 సంవత్సరంలో ఉన్నాం
- 21వ శతాబ్దంలో 25 ఏళ్లు గడిచిపోయాయి..
- శతాబ్దంలో పావు సంవత్సరం ముసిగిపోయింది
- రాబోయే 25 ఏళ్లు భారతదేశ భవిష్యత్తుకు, ఢిల్లీ భవిష్యత్తుకు చాలా కీలకం
- ఈ పాతికేళ్లలో దేశం 'వికసిత్ భారత్'గా రూపొందనుంది
- ప్రధానమంత్రి నరేంద్ర మోదీ

# ప్రధాని పర్యటన రాష్ట్రానికి ఎంతో కీలకం

8న ప్రధాని పర్యటనకు పటిష్ట ఏర్పాట్లు చేయాలి

విశాఖ లో సమీక్షించిన మంత్రి లోకేష్



విశాఖపట్నం

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 8న విశాఖ పర్యటనను దృష్టిలో ఉంచుకొని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ ఆదివారం విశాఖలోని కలెక్టరేట్ లో అధికారులతో సమీక్షించారు. ఎన్డీయే ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మొట్టమొదటి సారిగా ప్రధాని ఏపీ వస్తున్నారని, ఇదొక చరిత్రాత్మక పర్యటన అని పేర్కొన్నారు. అందరూ సింగిల్ ఏజెండాతో పనిచేయాలని, గతంలో ఎన్నడూ జరగని విధంగా ప్రధాని పర్యటనను విజయవంతం చేయాలని కోరారు. ఇందుకు అధికారులు, కూటమి నేతలు బాధ్యతలు తీసుకోవాలని పేర్కొన్నారు. ప్రధాని పర్యటన నేపథ్యంలో ఏర్పాట్లకు సంబంధించి విశాఖ కలెక్టరేట్ లో ఉన్నతాధికా రులు, కూటమి ప్రజాప్రతినిధులతో మంత్రి నారా లోకేష్ నేతృత్వంలోని మంత్రుల బృందం సమీక్షా సమావేశం నిర్వహించింది. ఈ సందర్భంగా - మిగతా3లో

# ఆలయాలు బాగుంటేనే మనం బాగుంటాం



మన ఆలయాలకు గతంలో 15 లక్షల ఎకరాలు ఉండేది

ఐసుగడ్డ మాదిరిగా కరుగుతూ 4.50 లక్షల ఎకరాలు మాత్రమే మిగిలాయి

ఆలయాల సంరక్షణపై హైందవ సంఘాల డిక్లరేషన్

విజయవాడలో హైందవ శంఖారావం సభ...

డిక్లరేషన్ ప్రకటించిన వీహెచ్ పీ

వీహెచ్ పీ ఆధ్వర్యంలో కేసరపల్లి వద్ద భారీ ఎత్తున హిందూ సభ


లక్షలాదిగా తరలివచ్చిన ప్రజలు

హాజరైన చినజీయర్ స్వామి, గణపతి సచ్చిదానంద స్వామి తదితరులు

## ఇకపై లవర్స్‌కు నో రూమ్స్!

ఓయో సంచలన నిర్ణయం..

రూమ్ బుక్ చేసుకునే సమయంలో తమ రిలేషన్‌షిప్‌ను నిర్ధారించే ఐడీ ప్రూఫ్‌ను సమర్పించాలి



# ఆలయాలు బాగుంటేనే మనం బాగుంటాం

**విజయవాడ:** ఆలయాల ఆస్తులు, ఆచారాలు నాశనమైపోతున్నాయని త్రిదండి శ్రీమన్నారాయణ రామానుజ చినజీయర్ స్వామి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. గన్నవరం, కేసరపల్లి లైలా గ్రీన్ మెడోస్ ప్రాంగణంలో ఇవాళ (ఆదివారం) హైందవ శంఖారావం సభ జరిగింది. ఈ సభలో వీహెచ్‌పీ జాతీయ ప్రతినిధులు, బీజేపీ నేతలు, మఠాధిపతులు, పీఠాధిపతులు, స్వామీజీలు భారీగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా త్రిదండి శ్రీమన్నారాయణ రామానుజ చినజీయర్ స్వామి మాట్లాడారు. ఆలయాలు బాగుంటేనే మనం బాగుంటామని చెప్పారు. మన ఆలయాలకు గతంలో 15 లక్షల ఎకరాలు ఉండేదని చెప్పారు. ఐసుగడ్డ మాదిరిగా కరుగుతూ 4.50 లక్షల ఎకరాలు మాత్రమే మిగిలాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఆలయాలకు కావాల్సిన నిర్ణయాలు ఎవరు చేయాలని ప్రశ్నించారు.

ఆఫీసుల్లో కూర్చునే అధికారులు చేయాలా అని నిలదీశారు. ఆలయాల్లో పూజ ఎంతసేపు చేయాలో ఆఫీసర్ చెప్పాలా...ధర్మాధికారి చెప్పాలా..?? అని ప్రశ్నించారు. ఆలయాలను కట్టుకునే మనం వాటిని నడపలేమా అని అడిగారు. 'మా ఆలయాలను మేమే నిర్వహించుకుంటాం... అధికారులు అవసరం లేదు" అని స్పష్టం చేశారు. ఆలయాల్లో కమిటీలన్నీ రాజకీయంతో నిండిపోతున్నాయిని ఆరోపించారు. ఆలయాల ఆస్తులు తిరిగి వాటికే వచ్చేలా చేయాలని కోరారు. ఆలయాల్లో జరిగే ఆరాధనలు.. సంప్రదాయాల్లో అధికారుల ప్రమేయం ఉండకూడదని షరతు విధించారు. దేవుడి వద్ద వీఐపీ దర్శనాలేంటి అని ప్రశ్నించారు. తిరుపతి వంటి ఆలయాల్లో డబ్బున్నవాళ్లకు వీఐపీ దర్శనాలు, డబ్బులేని వారికి రోజుల తరబడి నిరీక్షణలా అని ఆందోళన వ్యక్తం చేశారు. దేవుడి దర్శనానికి నిబంధనలు పెట్టబట్టే మతమార్పిడులు పెరిగిపోతున్నాయని ఆరోపించారు. ఆలయాల్లో నిబంధనలు.. సాంప్రదాలను పాటించలేని వారు పక్కకు తొలగాలని హెచ్చరించారు. ఆక్రమణల్లో ఉన్న ఆలయాల ఆస్తులను స్వాధీనం చేయాలని కోరారు. అలా జరగనప్పుడు ఆలయాలు చేయిచాచి అడగనవసరం లేదని చెప్పారు. ఆలయాల్లో దర్శనం టిక్కెట్లతో అవసరం ఉండదన్నారు. మన ఆలయాలను మళ్లీ మన పవర్ ఫుల్ సెంటర్లుగా మార్చుకోవాలని త్రిదండి శ్రీమన్నారాయణ రామానుజ చినజీయర్ స్వామి పేర్కొన్నారు.

### దేవాదాయశాఖను రద్దుచేయాలి: కమలానంద భారతీ స్వామిజీ

మనం నిర్మించుకున్న ఆలయాలపై ప్రభుత్వాల పెత్తనమేంటి అని శ్రీ భువనేశ్వరి పీఠాధిపతి కమలానంద భారతీ స్వామిజీ ప్రశ్నించారు. దేవాదాయశాఖను రద్దుచేయాలని డిమాండ్ చేశారు. సినిమాలకు మాదిరి కౌంటర్లు, టిక్కెట్లు పెట్టి ఆలయాల్లో దైవదర్శనాన్ని అమ్ముకుంటున్నారని ఆరోపించారు. దేవాదాయ , ధర్మాదాయ శాఖ దుర్మార్గమైనదని మండిపడ్డారు. మన రాష్ట్రంలోని దేవాలయాల బోర్డుల్లో హిందూ అనే పదాన్ని తీసేశారని ఆరోపించారు. హిందూ సమాజమంతా దేవాలయాలను ప్రశ్నించాలని అన్నారు. ప్రభుత్వమే దేవాలయాల భూములను కబ్జాచేసి ప్రభుత్వ కార్యాలయాలు,గోడౌన్లు నిర్మించిందని విమర్శించారు. దేవాలయంలో ఒక దేవుడుంటే 20 హుండీలు ఎందుకు పెడుతున్నారని ప్రశ్నించారు. హుండీలు పెట్టి భక్తులను దోచుకుంటున్నారని ధ్వజమెత్తారు. వచ్చే అసెంబ్లీ సమావేశాల్లో దేవాదాయ , ధర్మాదాయ చట్టాన్ని రద్దు చేస్తున్నట్లు ప్రకటించాలని అన్నారు. దశావతారాల్లో ఏడు అవతారాల ఆలయాలు ఉన్నది మన రాష్ట్రంలోనే అని గుర్తుచేశారు. ఏపీని రాష్ట్రప్రభుత్వం దేవభూమిగా ప్రకటించాలని కోరారు. ఏడు అవతారాల ఆలయాలను కలుపుతూ కారిడార్ ఏర్పాటు చేయాలని కమలానంద భారతి స్వామి డిమాండ్ చేశారు.

### డిక్లరేషన్‌లో కీలక అంశాలివే...

విజయవాడ: హైందవ శంఖారావంలో విశ్వహిందూ పరిషత్ డిక్లరేషన్ ప్రకటించింది. హిందూ దేవాలయాలకు పూర్తి స్వయంప్రతిపత్తి కలిపిస్తూ చట్టసవరణ చేయాలని డిమాండ్ చేశారు. హిందు ఆలయాల ఆస్తులు, వ్యవస్థలపై దాడులు సరికాదని చెప్పారు. అన్యాయంగా, చట్టవిరుద్ధంగా దాడులు చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. వినాయకచవితి, దసరా వేడుకలకు ప్రభుత్వం నుంచి ఆర్థికభారం, అక్రమ ఆంక్షలు తగవు అని చెప్పారు. హిందూ దేవదేవతల శోభాయాత్రల మార్గాలు, తేదీలు, విధానాలపై అక్రమ ఆంక్షలు తగవని అన్నారు. ఆలయాల్లో పూజ, ప్రసాద, కైంకర్య సేవలు అత్యంత భక్తిశ్రద్ధలతో నాణ్యతతో నిర్వహించాలని తెలిపారు. హిందూ ఆలయాల్లో అన్యమత ఉద్యోగులను తక్షణం తొలగించాలని డిమాండ్ చేశారు. ట్రస్టు బోర్డులో హిందూ ధర్మంపై భక్తిశ్రద్ధలు ఉండే భక్తులను మాత్రమే సభ్యులుగా నియమించాలని కోరారు. రాజకీయేతర ధార్మిక వ్యక్తులను ట్రస్టుబోర్డుల్లో చోటు కల్పించాలన్నారు. హిందూ దేవాలయాల ఆస్తులు అన్యాక్రాంతం కాకుండా చూడాలని అన్నారు. సుప్రీంకోర్టు తీర్పుప్రకారం అన్యాక్రాంతమైన ఆస్తులను స్వాధీనం చేసుకుని ఆలయాలకు తిరిగి అప్పగించాలని కోరారు. ఆలయాల నిధులను ప్రభుత్వ కార్యక్రమాలకు దారి మళ్లించరాదని చెప్పారు. హైందవశంఖారావంలో డిక్లరేషన్‌పై చినజీయర్ స్వామిజీ ప్రతిజ్ఞ చేయించారు.

### ఈ డిక్లరేషన్ లోని అంశాలు...

ఆలయాలకు పూర్తి స్వయంప్రతిపత్తి ఇస్తూ చట్ట సవరణ చేయాలి

హిందూ దేవాలయాల ఆస్తులు, వ్యవస్థలపై దాడులు అరికట్టాలి

చట్టవిరుద్ధంగా వ్యవహరించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి

వినాయకచవితి, దసరా వంటి ముఖ్య పండుగల సమయంలో ఆంక్షలు విధించడం తగదు

దేవాలయాల్లో పూజలు, ప్రసాదాలు, కైంకర్యాలు భక్తిశ్రద్ధలతో చేయాలి

హిందూ దేవాలయాల్లో పనిచేస్తున్న అన్యమత ఉద్యోగులను వెంటనే తొలగించాలి

హిందూ ధర్మం పాటించే వారినే ట్రస్టు బోర్డుల్లో సభ్యులుగా నియమించాలి

ట్రస్టు బోర్డుల్లో రాజకీయేతర ధార్మిక వ్యక్తులకు స్థానం కల్పించాలి

హిందూ దేవాలయాలకు సంబంధించిన ఆస్తులు అన్యాక్రాంతం కాకుండా చూడాలి

ఇప్పటికే అన్యాక్రాంతమైన ఆస్తులను తిరిగి స్వాధీనం చేసుకుని ఆయా ఆలయాలకు అప్పగించాలి

దేవాలయాల ద్వారా వచ్చే ఆదాయాన్ని ధార్మిక కార్యక్రమాలకే వినియోగించాలి

దేవస్థానాల ద్వారా వచ్చే ఆదాయాన్ని ప్రభుత్వ కార్యక్రమాలకు మళ్లించకూడదు

# దేవాలయాలపై దాడులు పెరిగాయి

**విజయవాడ :** దేవాలయాలపై దాడులు పెరిగాయని బీజేపీ ఏపీ అధ్యక్షురాలు, రాజమండ్రి ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి ఆరోపించారు. దేవాలయాలకు స్వయం ప్రతిపత్తి కావాలని చెప్పారు. ఆలయాల్లో అన్యమతస్తులు పెరిగారని ఆరోపించారు. గన్నవరం, కేసరపల్లి లైలా గ్రీన్ మెడోస్ ప్రాంగణంలో ఇవాళ (ఆదివారం) హైందవ శంఖారావం సభ జరిగింది. ఈ సభలో వీహెచ్‌పీ జాతీయ ప్రతినిధులు, బీజేపీ నేతలు, మఠాధిపతులు, పీఠాధిపతులు, స్వామీజీలు పాల్గొన్నారు. ఈ సభలో దగ్గుబాటి పురందేశ్వరి పాల్గొని మాట్లాడారు. హిందూ ధర్మం, సంప్రదాయాలను కాపాడాలని చెప్పారు. దేవాలయాలకు రక్షణ కల్పించాలని పురందేశ్వరి పేర్కొన్నారు.




### ఆ చట్టంతో అర్చకుల హక్కులను కాలరాశారు: మాజీ సీఎస్, ఎల్వీ.సుబ్రహ్మణ్యం

1987లో చేసిన దేవాదాయ, ధర్మాదాయ చట్టం మన ఆలయాల పాలిట శాపంగా మారిందని మాజీ సీఎస్, ఎల్వీ.సుబ్రహ్మణ్యం ఆరోపించారు. మన ఆలయాల వ్యవస్థను నిర్వీర్యం చేసిందని అన్నారు. దేవాదాయ, ధర్మాదాయ చట్టాన్ని తెచ్చి అర్చకుల హక్కులను కాలరాశారని మండిపడ్డారు. 1987లో తెచ్చిన చట్టం మన ఆలయాల ధ్వంసానికి కారణమైందని ఎల్వీ.సుబ్రహ్మణ్యం అన్నారు.

### తిరుమల వెంకన్న ఆలయాన్ని రాజకీయాలకు వినియోగించారు: అలోక్ కుమార్

ఈస్ట్ ఇండియా కంపెనీ వాళ్లు 1817లో ఆలయాలను తమ ఆధీనంలోకి తీసుకున్నారని వీహెచ్‌పీ జాతీయ అధ్యక్షులు అలోక్ కుమార్ అన్నారు. హిందూ సమాజాన్ని విచ్ఛిన్నం చేయడానికి ఆలయాలను స్వాధీనం చేసుకున్నాయని చెప్పారు. ఆనాటి నుంచి నేటి వరకు ప్రభుత్వాలే ఆలయాలపై పెత్తనం చేస్తున్నాయన్నారు. దేశవ్యాప్తంగా ఆలయాలకు చెందిన లక్షల ఎకరాలను అన్యాక్రాంతం చేశారన్నారు. ఎవరికీ లేని ఆంక్షలు, నిబంధనలు ఆలయాల పైనే ఉన్నాయని అన్నారు. ప్రభుత్వాలు పెత్తనం చేస్తూ, కొన్ని చోట్ల అన్యమతస్తులకు నిర్వహణ బాధ్యతలు ఇచ్చారని చెప్పారు. అలాంటి వారు ఆలయాల పవిత్రత, హిందూ ధర్మపరిరక్షణను ఏం పట్టించుకుంటారని ప్రశ్నించారు. కోట్లాది మంది కొలిచే తిరుమల వెంకన్న ఆలయాన్ని రాజకీయాలకు వినియోగించారని ఆరోపించారు. ఆలయాల పవిత్రత దెబ్బతినేలా కొంతమంది వ్యవహరించారని అన్నారు. ఆలయాల్లో ఆచార వ్యవహారాలను మంటగలిపారని మండిపడ్డారు. పాలక మండళ్ల పేరుతో రాజకీయ పునరావాస కేంద్రాలుగా మార్చారని ఆరోపించారు. ఆలయాలకు వచ్చే ఆదాయాలను ఇష్టం వచ్చినట్లుగా మళ్లించారని చెప్పారు. తిరుమలకు భక్తులు ఇచ్చే కానుకలను కూడా పక్కదారి పట్టించారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నో ఏళ్లుగా ఇలా హిందూ ధర్మానికి అన్యాయం జరుగుతోందని వాపోయారు. ఆలయాలను పరిరక్షించకుండా ఆదాయ మార్గాలుగా మార్చుకున్నారని చెప్పారు. ఎన్నో ఏళ్లుగా ఆలయాలకు అన్యాయం జరుగుతూనే ఉందని అన్నారు. ఇక అందరం కలిసికట్టుగా ఉద్యమించి .. ఆలయాలకు స్వయం ప్రతిపత్తి కల్పించాలని అలోక్ కుమార్ పేర్కొన్నారు.

### ధర్మజాగరణ, ధర్మసంరక్షణ కోసమే ఈ హైందవ శంఖారావం: గోవింద్ దేవ్ గిరి మహారాజ్

ధర్మజాగరణ, ధర్మసంరక్షణ కోసమే ఈ హైందవ శంఖారావమని రామజన్మ భూమి తీర్థ క్షేత్ర కోశాధికారి గోవింద్ దేవ్‌గిరి మహారాజ్ తెలిపారు.మన దేవాలయాలు కేవలం ప్రార్థనా మందిరాలే కాదు...దేవునికి నిలయాలు అని చెప్పారు. అయోధ్యలో ప్రాణప్రతిష్ట మన హైందవ సమాజం అంతా కలిసి నిర్వహించుకున్న కార్యక్రమమని గుర్తుచేశారు. అయోధ్యలో రామజన్మభూమిని స్వతంత్రంగా నిర్వహించుకుంటున్నామని చెప్పారు. దేశంలోని అన్ని ఆలయాలను మనమే స్వయంగా నిర్వహించుకోవాల్సిన అవసరం ఉందని గోవింద్ దేవ్ గిరి మహారాజ్ తెలిపారు.

# ఎమ్మెల్యేలకు సర్వే టెన్షన్

-మొదటిపేజీ తరువాయి

ఎమ్మెల్యేల్లో టెన్షన్ నెలకొంది. 6 నెలల్లో మీ శాఖల పురోగతిపై మీరు రిపోర్టు ఇస్తారా? మీ రిపోర్టులు నన్నే ఇవ్వమంటారా? ఇప్పటికే చాలా సార్లు అడిగా.. అయినా మార్పు రాలేదు.. పని తీరు మార్చుకోకపోతే చర్యలు తప్పవు.. ఇవి నిన్న కేబినెట్ మీటింగ్‌లో మంత్రులపై సీఎం చంద్రబాబు చేసిన వ్యాఖ్యలు. మంత్రుల పనితీరు సరిగా లేదని సీఎం ప్రధాన ఆరోపణ. పనిలో వేగం పెంచాలని.. లేదంటే జరగబోయే పరిణామాలకు తనను బాధ్యుడిని చేయొద్దని చెప్పేశారు సీఎం. పనితీరు సరిగా లేదన్నది ఒక కారణమైతే.. ఆరునెలల పనితీరుపై నివేదికలు ఇవ్వకపోవడం చంద్రబాబు కోపానికి మరో కారణం. పలుసార్లు నివేదికలు కోరినా.. రామానాయుడు, సంధ్యారాణి, కొండపల్లి శ్రీనివాస్ శ్రీనివాస్ తప్పా మరెవ్వరూ ఇవ్వలేదు. దీంతో ఇలాంటి నిర్లక్ష్య ధోరణి సహించేది లేదని చంద్రబాబు స్పష్టం చేశారు. ప్రతీ ఒక్కరి పని తీరును తాను గమనిస్తున్నానని ఆయన అన్నారు. ఎవరు ఎన్ని గంటలు పని చేస్తున్నారు? ఎంత వరకు సమీక్షలు నిర్వహిస్తున్నారు? సంబంధిత శాఖల్లో ఫైల్స్ ఎంత త్వరగా మూవ్ అవుతున్నాయో తన దగ్గర లెక్కలు ఉన్నాయని చెప్పారు సీఎం. సంబంధిత శాఖల్లో అధికారులు పనితీరు కూడా మంత్రుల బాధ్యతేనని సీఎం స్పష్టం చేశారు. ఎవరి పని తీరుపై వాళ్లు నివేదికలు ఇవ్వకపోతే.. తానే అందరి రిపోర్టులు బయట పెడతానని ఆయన చెప్పారు. అయితే.. మిగిలిన వారి సంగతి పక్కన పెడితే.. ఆరు నెలల నివేదికలను మంత్రి నారాలోకేష్, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కూడా ఇవ్వకపోవడం ఇప్పుడు చర్చకు దారి తీస్తోంది.

# రైల్వే జోన్ డీపీఆర్‌పై రాని క్లారిటీ...

**విశాఖపట్టణం :** ఉత్తరాంధ్రలోని విశాఖ కేంద్రంగా రైల్వే జోన్ ఏర్పాటుపై ఇంకా స్పష్టత రావడం లేదు. ప్రతిసారి రైల్వే జోన్ అంటూ ఏదో ఒక అప్‌డేట్ వస్తుంది, కానీ కనీసం శంకుస్థాపన కూడా జరగలేదు. విశాఖ కేంద్రంగా దక్షిణ కోస్తా రైల్వే జోన్ కు సంబంధించిన సమగ్ర ప్రాజెక్టు నివేదిక గతంలోనే సిద్ధం చేసినా ఇంకా ఆమోదం రాకపోవడం హాట్ టాపిక్ అవుతోంది. అసలే ప్రధాని నరేంద్ర మోదీ ఏపీ పర్యటన ఫిక్స్ అని, ఆయన రైల్వే జోన్‌కు శంకుస్థాపన చేస్తారన్న ప్రచారం స్థానికంగా ఊపందుకుంది. తీరా చూస్తే డీపీఆర్‌కు ఆమోదం రాకుండా, శంకుస్థాపన జరుగుతుందా.. ఇంతకీ ప్రధాని మోదీ వస్తారా లేదా కొత్త టెన్షన్ మొదలైంది. 8న ప్రధాని మోదీ ఏపీ పర్యటనరకు రానున్నారని, విశాఖ రైల్వే జోన్ పనులకు శంకుస్థాపన చేస్తారని ప్రచారం జరుగుతోంది. కానీ రియాలిటీకి వస్తే ముందు డీపీఆర్‌పై ఎటూ తేలలేదు. విశాఖలో రైల్వే జోన్ ఏర్పాటుపై కేంద్రం ఫిబ్రవరి 2019లోనే ప్రకటింటించి. అదే ఏడాది డీపీఆర్ ను కూడా రూపొందించారు. రైల్వే జోన్ స్వరూపాన్ని చూపించే డీపీఆర్ మాత్రం ఇంకా ఆమోదం పొందలేదు. గతంలో కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ మాట్లాడుతూ.. కేంద్రం సిద్ధంగా ఉందని, అప్పటి వైసీపీ ప్రభుత్వం భూములు కేటాయించి ఇవ్వలేదని పేర్కొనడం రాజకీయంగా సంచలనం రేపింది. గతంలో ఆరిలోవ ప్రాంతంలో రైల్వే శాఖకు చెందిన 53 ఎకరాల్లో దక్షిణ కోస్తా రైల్వేజోన్ భవనానికి ప్రతిపాదనలు పంపినా కేంద్రం అందుకు ఆమోదించలేదన్న వాదన ఉంది. విశాఖ జోన్ లో వాల్తేరు డివిజన్ ఉంటుందా, లేదా అని క్లారిటీ రావాల్సి ఉంది. 2022లో జోన్ ప్రధాన కార్యాలయ భవనం నిర్మాణానికి డీఆర్ఎం ఆఫీస్ ఎదురుగా ఉన్న వైర్ లెస్ కాలనీ ఎంపికైంది. మొత్తం 13 ఎకరాల్లో 8 ఎకరాలలో హెడ్ క్వార్టర్స్ డిజైన్లను రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్ ఆమోదించారు. అంతా ఓకే అనుకునే లోపు 2022 నవంబర్ 12న ప్రధాని మోదీ వర్చువల్ గా శంకుస్థాపన చేయాల్సి ఉండగా.. చివరి నిమిషంలో ఆగిపోయింది. దక్షిణ కోస్తా రైల్వే జోన్ తో పాటు వాల్తేరు డివిజన్ లో కొంత భాగం, ఈస్ట్ కోస్ట్ లోని కొంత భాగంతో కొత్తగా రాయగడ డివిజన్ ను ప్రకటించారు. రైల్వే జోన్ కోసం రూ. 106కోట్లు ప్రకటించగా.. రాయగడకు మాత్రం రూ. 70కోట్లు మంజూరైంది. వాల్తేరు రైల్వే డివిజన్ ను విజయవాడ డివిజన్ లో కలిపి మొత్తం రూట్లు, లైన్లు ఖరారు చేశారు. రాయగడ డివిజన్ లైన్లు ఇప్పటికే ఖరారైనట్టు సమాచారం. జనవరి 6న ప్రధాని మోదీ వర్చువల్‌గా రాయగడ డివిజన్ కు శంకుస్థాపన చేయనున్నారని వినిపిస్తోంది. జనవరి 8న ప్రధాని మోదీ ఏపీ పర్యటనకు రానున్నారు. ప్రధాని పర్యటన సందర్భంగా అన్ని ఏర్పాట్లను పూర్తిచేయాలని సీఎం చంద్రబాబు ఇప్పటికే అధికారులను ఆదేశించారు. విశాఖ రైల్వే జోన్ భవనానికి శంకుస్థాపన చేయనున్నారు. ఈ క్రమంలోనే ఏపీకి సంబంధించి ఏమైనా ప్రకటన చేస్తారా అనే దానిపై ఉత్కంఠ నెలకొంది.

# గత ప్రభుత్వం తప్పిదం వల్లే జైల్లో ఈ పరిస్థితి

-మొదటిపేజీ తరువాయి

పరిశీలించామని, విచారణ అనంతరం కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఫోన్‌లో ఎవరు ఎవరుతో మాట్లాడారో తెలుసుకుని వారిపై కూడా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

### జైల్‌లో గంజాయి మొక్క

జైల్‌లో గంజాయి మొక్క కనిపించిందని, విధులు సమర్థవంతంగా నిర్వహించకపోతే, సిబ్బందిపై చర్యలు తీసుకుంటామని, ఎవ్వరిని ఉపేక్షించేది లేదని హోంమంత్రి అనిత సంచలన వ్యాఖ్యలు చేశారు. విచారణ చేసిన తర్వాతే విశాఖ సెంట్రల్ జైల్‌లో ఉద్యోగులను బదిలీలు చేస్తామని, ఇప్పటి వరకు ఎవ్వరిని సస్పెండ్ చేయలేదని ఆమె తెలిపారు. యూనిఫాం సర్వీసులో ఉన్నవారు ధర్నాలో, బందులో పాల్గొనకూడదన్నారు. కొత్త సూపరింటెండెంట్ సెంట్రల్ జైల్‌ను ప్రక్షాళన చేస్తున్నారన్నారు. టెక్నాలజీని కూడా ఉపయోగగించుకుంటామని, సెంటర్ జైల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తున్నామని, పదిరోజులో సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తామని చెప్పారు. విశాఖ సెంట్రల్ జైల్ నుండి కొంతమంది ఖైదీలను రాజమండ్రి జైల్‌కు తరలిస్తున్నామన్నారు. గత ఐదు సంవత్సరాలు సెంట్రల్ జైల్‌ను విజిట్ చేసిన దాఖలాలు లావని విమర్శించారు. టెక్నాలజీ నుండి ఎవ్వరు తప్పించుకోలేరన్నారు. పది, పదిహేను రోజుల్లో సెల్ ఫోన్ వ్యవహారంలో విచారణ రిపోర్టు వస్తుందని, జైల్లో సిబ్బందిని పెంచుతామని హోంమంత్రి అనిత స్పష్టం చేశారు.

కాగా విశాఖ సెంట్రల్ జైలు భద్రత, కదలికలపై ఎన్నో అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. జైల్లోని బ్యారెక్స్‌పై జైలు సూపరింటెండెంట్ మహేష్ బాబు తనిఖీలు చేపట్టారు. జైల్లోని అన్ని బ్లాక్ లలో అధికారులు సోదాలు నిర్వహించారు. నాలుగు రోజుల నుంచి తనిఖీలు చేయడంతో మూడు సెల్ ఫోన్లు, ఒక్క సెల్ బ్యాటరీ, రెండు డేటా కేబుల్లు స్వాధీనం చేసుకున్నామని అధికారులు వెల్లడించారు. నాలుగు రోజుల క్రితం విశాఖ మాజీ ఎంపీ కుటుంబం కిడ్నాప్ కేసులో నిందితుడు హేమంత్ కుమార్ డైరెక్ట్ లో దొరికిన రెండు సెల్ ఫోన్లు, బ్యాటరీ, రెండు డేటా కేబుళ్ళు. నిన్న నర్మదా బ్లాక్ లో జైలు సిబ్బంది తనిఖీలు నిర్వహించారు. ఈ క్రమంలోనే హోంమంత్రి అనిత ఈ రోజు విశాఖ సెంట్రల్ జైలును సందర్శించారు.

# ప్రధాని పర్యటన రాష్ట్రానికి ఎంతో కీలకం




-మొదటిపేజీ తరువాయి

ప్రధాని పర్యటనకు సంబంధించి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్ట ఏర్పాట్లు చేయాలని అధికారులకు, ప్రజాప్రతినిధు లకు మంత్రుల బృందం దిశానిర్దేశం చేసింది. ప్రధాన మంత్రి పర్యటన రాష్ట్రానికి ఎంతో కీలకం అని, రాష్ట్ర భవిష్యత్ ఈ పర్యటనపై ఆధారపడి ఉందని ఈ సందర్భంగా మంత్రి నారా లోకేష్ వ్యాఖ్యానించారు. ఆంధ్ర రాష్ట్ర అభివృద్ధికి మోడీ ఎంతో మద్దతుగా నిలుస్తున్నారని, ఏ రాష్ట్రానికి కేటాయించని ప్రాజెక్టులను, నిధులను ఏపీకి కేటాయించారని మంత్రి తెలిపారు. రాష్ట్రాన్ని ఫాస్ట్ ట్రాక్ లో పెట్టేందుకు కేంద్ర మద్దతు చాలా అవసరం. అభివృద్ధి వికేంద్రీకరణ ఎన్డీయే నినాదం. ఇదేదో కేవలం ఉత్తరాంధ్రకు సంబంధించిన పర్యటన కాదు.. మొత్తం ఆంధ్ర రాష్ట్ర భవిష్యత్ కు సంబంధించినది. మనం కూడా సింగిల్ ఎజెండాతో బూత్ స్థాయిలో మానిటరింగ్ చేసి ప్రధాని పర్యటనను విజయవంతం చేయాలి. అందుకు తగ్గట్లుగా ప్రధాని రోడ్ షో, బహిరంగ సభకు ఘనంగా ఏర్పాట్లు చేయాలి. గతంలో విజయవాడలో జరిగిన ప్రధాని రోడ్ షో కంటే మిన్నగా జరగాలని అధికారులను ఆదేశించారు. ఇప్పటికీ విజయవాడ రోడ్ షో, చిలకలూరిపేటలో జరిగిన బహిరంగ సభల గురించి ప్రధాని ప్రస్తావిస్తుంటారని ఈ సందర్భంగా మంత్రి నారా లోకేష్ గుర్తుచేశారు.

ప్రధానమంత్రి రోడ్ షో కు సంబంధించి ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా సింగిల్ బారికేడ్లు ఏర్పాటు చేయాలని మంత్రుల బృందం పోలీసు ఉన్నతాధికారులకు సూచించింది. ఎంతమంది తరలివచ్చినా ఎలాంటి ఆంక్షలు విధించకుండా అందరినీ అనుమతించాలని సూచించారు. ఈ సందర్భంగా అధికారులకు మంత్రులు పలు సూచనలు చేశారు. రోడ్ షో ను విభాగాల వారీగా విభజించి ప్రజాప్రతినిధులకు, అధికారులకు బాధ్యతలు అప్పగించారు. రోడ్ షో, బహిరంగ సభలకు సంబంధించి పర్యవేక్షణ బాధ్యతలను మూడు పార్టీల నుంచి ఒక్కొక్క ప్రజాప్రతినిధి చొప్పన సమన్వయ బాధ్యతలు అప్పగించారు. ప్రజలు సురక్షితంగా తమ ఇళ్లకు చేరేలా పటిష్ట ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. బహిరంగ సభలో నియోజకవర్గాల వారీగా బ్లాక్ లు ఏర్పాటుచేయాలని, ప్రజాప్రతినిధులు సమన్వయ బాధ్యతలు తీసుకోవాలని సూచించారు. ప్రధానమంత్రి బహిరంగ సభకు ఉత్తరాంధ్ర జిల్లాలతో పాటు తూర్పుగోదావరి జిల్లా నుంచి సుమారు 3 లక్షల మంది వరకు హాజరయ్యే అవకాశం ఉంది. ఇందుకు తగ్గట్లుగా వసతులు, భోజన సదుపాయం కల్పించాలని మంత్రుల బృందం ఆదేశించింది. జనసమీకరణ, పార్కింగ్, పాస్ ల పంపిణీపైనా సమావేశంలో చర్చించారు. ద్విచక్ర వాహనాలపై వచ్చేవారికీ పార్కింగ్ ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఈ సమీక్షా సమావేశంలో ఉత్తరాంధ్ర జిల్లాల కూటమి ప్రజాప్రతినిధులు, నాయకులతో పాటు ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. జనవరి 8వ తేదీన ఏయూ ఇంజనీరింగ్ కళాశాల మైదానంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పాల్గొనే బహిరంగ సభ స్థలాన్ని మంత్రి నారా లోకేష్ ఆధ్వర్యంలోని మంత్రుల బృందం పరిశీలించింది. ప్రాంగణం మొత్త కలియతిరిగి అధికారులకు పలు సూచనలు చేశారు.

# కమలానికి సేనాని ఎవరు?

-మొదటిపేజీ తరువాయి

ఆ తరహా నాయకుల కోసం సెర్చింగ్ చేస్తోంది. ఈ క్రమంలో నలుగురు పేర్లు బయటకు వచ్చాయి. ఆదోని ఎమ్మెల్యే డాక్టర్ పీవీ పార్థసారథి, విజయవాడ పశ్చిమ ఎమ్మెల్యే సుజనా చౌదరి, మాజీ ఎమ్మెల్సీ మాధవ్, సీనియర్ నేత రఘురామ్ పేర్లు బలంగా వినిపిస్తున్నాయి. పార్టీ అధ్యక్షుడిగా పార్థసారథి లేదా సుజనా చౌదరిలో ఎవరినైనా ఎంపిక చేయవచ్చు. కానీ, బీజేపీ ఆర్ఎస్ఎస్ (రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్)తో సంబంధాలున్న వ్యక్తులకు ప్రాధాన్యతనిస్తే బాగుంటుందని ఆలోచన చేస్తోంది. వారంతా పార్టీకి అనుకూలంగా పని చేస్తారని ఆలోచన చేస్తోంది. ఈ క్రమంలో మాజీ ఎమ్మెల్సీ మాధవ్, రఘురామ్ పేర్లు వచ్చాయి. పార్టీ హైకమాండ్‌తోపాటు ఆర్ఎస్ఎస్‌తో ఎమ్మెల్యే డాక్టర్ పీవీ పార్థసారథి మాంచి సన్నిహిత సంబంధాలున్నాయి. రాష్ట్ర అధ్యక్ష పదవికి బలమైన పోటీదారుగా కనిపిస్తున్నారాయన. ముఖ్యంగా రాయలసీమ ప్రాంతం నుంచి వాల్మీకి సామాజికవర్గానికి చెందిన వ్యక్తి. ఈ ప్రాంతం నుంచి పార్టీ నాయకత్వం వహించడానికి ఇప్పటివరకు నేతలు లేరు. ఆయనైతే బాగుంటుందన్నది పార్టీ వర్గాల ఆలోచన. విభజన తర్వాత బీజేపీలో చేరారు మాజీ కేంద్ర మంత్రి పురందేశ్వరి. రెండేళ్ల కిందట ఆమె ఏపీ పార్టీ చీఫ్‌గా బాధ్యతలు చేపట్టారు. అంతకుముందు బీజేపీ తరపున జాతీయ స్థాయిలో పార్టీ పదవులు నిర్వహించారు కూడా. ముఖ్యంగా మొన్నటి ఎన్నికల్లో టీడీపీ–జనసేన–బీజేపీ పొత్తు వెనుక ఆమె కీలక రోల్ పోషించారు ఆమె. ఈ క్రమంలో ఆమెను కేంద్ర మంత్రి వర్గంలోకి తీసుకోవచ్చనే వార్తలు లేకపోలేదు. మొత్తానికి రెండు వారాల్లో ఏపీ కొత్త చీఫ్ ఎవరనేది తేలనుంది.

వెలుగు
ePaper
www.shanmukhavelugu.com
3 | 06.01.25
సోమవారం

షణ్ముఖ
వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు
తెలుగు దినపత్రిక
ప్రకాశం



## ఏకసభ్య కమిషన్ చైర్మన్ రాజీవ్ రంజన్ మిశ్రాను కలిసిన కలెక్టర్ తమీమ్ అన్సారియా

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జనవరి 5)

ఎస్సీ కులాల ఉప వర్గీకరణకు సంబంధించి విజ్ఞప్తులను స్వీకరించేందుకు రెండు రోజుల పర్యటనలో భాగంగా ఆదివారం ఒంగోలుకు విచ్చేసిన ఏకసభ్య కమిషన్ చైర్మన్ రాజీవ్ రంజన్ మిశ్రాని స్థానిక ఎన్ఎస్పి అతిథి గృహంలో జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా, జాయింట్ కలెక్టర్ ఆర్ గోపాల క్రిష్ణ లు మర్యాద పూర్వకంగా కలసి పుష్ప గుచ్చాలు అందచేసారు. అంతకముందు రాజీవ్ రంజన్ (తరువాయి 4లో...)

# కూటమి ప్రభుత్వంలో రైతులకు నరకం







- ఎంపిడిఓనా మజాకా...?
- డబ్బులు ఇస్తేనే బిల్లులు చెల్లిస్తారా...?
- పివి పల్లి లో 17 మంది రైతుల బిల్లులు నిలిపివేసిన ఉపాధి సిబ్బంది
- బిల్లులు ఆపడం వెనక ఎంపీడీఓ హస్తం ఉందా..?
- మొక్కలు బతికున్నా కమిషన్లు ఇవ్వలేదనే కారణంతోనే బిల్లులు ఆపారా..?
- రైతులు ఎన్నిసార్లు అడిగినా బిల్లులు చేయకుండా దాట వేస్తున్న సిబ్బంది
- ఎనిమిది నెలలుగా నిలిచిపోయిన బిల్లులు
- అధికారుల తీరుతో ప్రభుత్వం పై ఆగ్రహం
- కలెక్టర్ స్పందిస్తేనే రైతులకు బిల్లులు వచ్చేది

(షణ్ముఖ వెలుగు, పుల్లలచెరువు, జనవరి 5)

కూటమి ప్రభుత్వంలో రైతులకు అధికారులు నరకం చూపిస్తున్నారు. మనకు అన్నం పెట్టే రైతు మీద ఈ అధికారులకు ఎందుకింత కడుపమంటో అరప్రస్తుత కూటమి ప్రభుత్వంలో అధికారులు చేతులు తడవందే పని చేయని పరిస్థితి నెలకొంది. రూ.1000 బిల్లు చేయాలన్నా అధికారి చేయి మాత్రం తడవాల్సిందే...అధికారి చేయి తడపకపోతే బిల్లులు చేయని పరిస్థితి స్పష్టంగా కనిపిస్తోంది... జిల్లాకు చిట్టచివరి మండలంగా ఉండే పుల్లలచెరువు మండలంలో ఏం చేసినా తమను పట్టించుకునే ఉన్నతాధికారులు లేరనే ధైర్యంతో స్థానిక అధికారులు ఇష్టానుసారంగా ప్రవర్తిస్తున్నారు. లంచం లేనిదే ఫైలు కదల్చని పరిస్థితిని ఈ మండలంలో చూస్తున్నాం. జిల్లా అధికారులు సైతం తప్పు జరిగిన ప్రతీ సారి ఇంత దూరం వచ్చి ఏం చర్యలు తీసుకుంటారనే ధీమాలో స్థానిక అధికారులు ఉన్నారనే చర్చ సాగుతోంది. మరి ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ స్పందించి స్థానిక అధికారుల పై చర్యలకు పూనుకుని రైతులకు మేలు చేస్తారో లేదో వేచి చూద్దాం మరీ....!

వివరాల్లోకి వెళితే మండలంలోని పిడికిటి వారి పల్లి గ్రామానికి చెందిన 17 మంది రైతులకు తైవాన్, జామ, నిమ్మ మొక్కలు గతేడాది మంజూరు చేశారు. మొక్కలు మంజూరైన దగ్గర నుంచి కంటికి రెప్పలా రైతులు వాటిని కాపాడుకుంటూ చిన్నపిల్లలను పెంచినట్లు మొక్కలను పెంచి కాపుకు వచ్చేలా మొక్కలను పెంచారు. 16 మంది రైతులు తైవాన్, జామ మొక్కలు నాటగా ఆ మొక్కలు కాపు వచ్చి జామ కాయలు కూడా కాసాయి. ఇందుకు సంబంధించి ఉపాధి హామీ సిబ్బంది మొక్కలు సంరక్షించినందుకు ప్రతి నెల చెల్లించవలసిన బిల్లులని నిలిపివేశారు. అలాగే మొక్కలకు నీళ్ల పోసినందుకు నీటికి సంబంధించిన బిల్లులను కూడా నిలిపివేశారు. జూన్ నెల నుంచి డిసెంబర్ నెల వరకు సుమారు ఎనిమిది నెలలు ఎటువంటి బిల్లులు చెల్లించకుండా నిలిపివేశారు. రైతులు బిల్లులు చేయమని ఫీల్డ్ అసిస్టెంట్ని అడిగితే నిర్లక్ష్యంగా సమాధానం చెప్పారని రైతులు షణ్ముఖ వెలుగు ప్రతినిధితో వాపోయారు. అలాగే రైతులు టెక్నికల్ అసిస్టెంట్ని అడిగితే టెక్నికల్ అసిస్టెంట్ తాను మెజర్మెంట్ బుక్‌లో తాను చేయవలసిన పని చేశాను. ఈసి చెక్ మెజర్‌మెంట్ కూడా చేశారు. తన దగ్గర మీ బిల్లులు ఆగలేదు అని సమాధానం చెబుతున్నారని రైతులు తెలియజేశారు. టీఏ, ఈసీ వారి పని వారు చేసినప్పుడు మరి బిల్లులు ఆగటానికి కారణం ఏపీవో నా లేదంటే ఎంపీడీవో నా ఒకవేళ వీరిద్దరూ కావాలని ఆపి ఉండుంటే కమిషన్ల కోసం ఆపారా లేదంటే వేరే ఏదైనా కారణం ఉందా అనేది తేలాల్సి ఉంది. ఎంపిడిఓ అంతర్గతంగా బిల్లులు ఆపాలని చెప్పినట్లు ప్రచారం జరుగు తోంది. మరి ఏపిఓ నా లేక ఎంపిడిఓనా ఈ బిల్లుల నిలుపదల వెనుకున్నది జిల్లా కలెక్టర్ చర్యలు తీసుకుంటే తేలనుంది. జిల్లా కలెక్టర్ చర్యలు చేపట్టి ఎనిమిది నెలలుగా రైతులకు నరకం చూపిస్తున్న అధికారుల పై కఠిన చర్యలు తీసుకుని రైతులకు న్యాయం చేస్తారో లేదో వేచి చూడాల్సి ఉంది.

## రైతుల కడుపు కొట్టి కార్పొరేట్ కంపెనీలకు కట్టబెడుతున్న కేంద్రం విధానాలు

ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం
రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కేవీవీ ప్రసాద్



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జనవరి 5)

కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం రైతుల ప్రయోజనాలను ఫణంగా పెట్టి కార్పొరేట్ కంపెనీలకు అనుకూలంగా నూతన మార్కెటింగ్ చట్టాన్ని తీసుకురావడాన్ని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కేవీవీ ప్రసాద్ తీవ్రంగా ఖండించారు. ఆదివారం స్థానిక మల్లయ్య లింగం భవన్లోని రైతు సంఘం కార్యాలయంలో వి హనుమారెడ్డి అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన ప్రసాద్ మాట్లాడుతూ రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించమని అడిగితే కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం రైతులపై పాసవికంగా దాడి చేస్తుందని అన్నారు. నరేంద్ర మోడీ ప్రభుత్వం తీసుకువచ్చిన మూడు నల్ల చట్టాల రద్దు సమయంలో ఇచ్చిన హామీ మేరకు డాక్టర్ స్వామినాథన్ కమిటీ సిఫారసులు అమలు చేసి రైతులకు గిట్టుబాటు ధరలు కల్పించాలని పంజాబ్ రైతు నాయకులు దలేవాల్ గత 43 రోజులుగా ఆమరణ నిరాహార దీక్ష చేస్తూ ఉంటే మానవత్వం లేని కేంద్ర ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా దీక్ష భగ్నం చేయటానికి ప్రయత్నిస్తూ ఉంది. సుప్రీం కోర్టు దలేవాల్ ప్రాణాలకు రక్షణ కల్పించాలని సమస్య పరిష్కారానికి చొరవ చూపాలని కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది. అయినా నరేంద్ర మోడీ విధానాల్లో మార్పు లేదు. దీనికి నిరసనగా ఇప్పటికే దేశవ్యాప్తంగా అనేక రూపాలలో ఆందోళనలు జరిగాయి. కొనసాగింపుగా నిన్న హర్యానాలో లక్షలాదిమంది తోటి సభ జరిగింది. తదుపరి కార్యాచరణ రూపొందించుకొనుటకు ఈనెల 8వ తేదీన సంయుక్త కిసాన్ మోర్చా కార్మిక సంఘాల సంయుక్త సమావేశం నిర్వహించి భవిష్యత్తు కార్యక్రమాన్ని రూపొందిస్తాయని ప్రసాద్ అన్నారు. మన రాష్ట్రంలో తుఫాన్ల కారణంగా అనేక జిల్లాలలో పంటలు తీవ్రంగా నష్టపోయాయని అన్నారు. పంటలు నష్టపోయిన రైతాంగాన్ని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆదుకోవాలని కోరారు. రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కె వీరారెడ్డి మాట్లాడుతూ జిల్లాలోని పూల సుబ్బయ్య వెలుగొండ ప్రాజెక్టు నిర్మాణ పనులను చేపట్టి పూర్తి చేయాలని అన్నారు. కందుల ఓబుల్ రెడ్డి గుండ్లకమ్మ ప్రాజెక్టు గేట్ల మరమ్మత్తుల పనులు (తరువాయి 4లో...)

## ఆర్యవైశ్యులకు న్యాయం చేసింది సీఎం చంద్రబాబు ఒక్కరే

ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు

దూండి రాకేష్ పదవీ బాధ్యతల స్వీకరణ కార్యక్రమంలో పాల్గొన్న జీ వి

(షణ్ముఖ వెలుగు, వినుకొండ, జనవరి 5)

ఆర్యవైశ్యులకు న్యాయం చేసింది ముఖ్యమంత్రి చంద్రబాబు, కూటమి ప్రభుత్వం మాత్రమే అని గర్వంగా చెప్పగలమన్నారు ప్రభుత్వ చీఫ్ విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు. రాష్ట్రంలో ఎన్నో ప్రభుత్వాలు వచ్చాయి పోయాయని, కానీ ఆర్యవైశ్యులు గురించి ఎవరూ ఆలోచించలేదని, సీఎం చంద్రబాబు, ఎన్డీఏ ప్రభుత్వం వారిని గుర్తించారని, చేయూతనిచ్చేందుకు అనేక కార్యక్రమాలు చేపడుతున్నారన్నారు. విజయవాడ (తరువాయి 4లో...)



## టాలెంట్‌టెస్ట్ కేంద్రాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే దామచర్ల

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు టౌన్, జనవరి 5)

ఒంగోలు నగరంలోని సౌత్ బైపాస్ రోడ్డులోని హర్షిణి కాలేజి నందు ఒంగోలు నియోజకవర్గ ఎమ్మెల్యే కుమార్తెలు దామచర్ల అనిషా లక్ష్మి, దామచర్ల తనూజ లక్ష్మి డీజేఆర్ ట్రస్ట్ (తరువాయి 4లో...)



## 7నుంచి బహిరంగ ప్రజాభిప్రాయ సేకరణ

2025-26 ఆర్థిక సంవత్సరానికి విద్యుత్ టారిఫ్ సంబంధించి నిర్ణయం కోసం మూడు రోజుల పాటు నిర్వహణ

విద్యుత్‌శాఖ ఎస్ఈ కట్టా వెంకటేశ్వర్లు



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు టౌన్, జనవరి 5)

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని విద్యుత్ వినియోగదారుల విద్యుత్ టారిఫ్ నిర్ణయించేందుకు ఆంధ్రప్రదేశ్ ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరీ కమిషన్ (ఏపిఈఆర్సి) వారు ఈ నెల 07, 08, 10వ తేదీలలో విజయవాడ, కర్నూల్ నుంచి బహిరంగ ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమాన్ని చేపట్టినట్టు విద్యుత్‌శాఖ ఎస్ఈ కట్టా వెంకటేశ్వర్లు తెలియజేశారు. ఆంధ్రప్రదేశ్ ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరీ కమిషన్ (ఏపిఈఆర్సి) ఆధ్వర్యంలో 2025-2026 సంవత్సరానికి విద్యుత్ టారిఫ్ సంబంధించి రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి జిల్లాలో అన్ని విద్యుత్ డివిజన్ ,సర్కిల్ కార్యలయం నుండి ప్రజాభిప్రాయ సేకరణ చేపడుతున్నారన్నారు. ఈ సందర్భంగా మూడు రోజుల పాటు అనగా 07.01.2025, 08.01.2025 న విజయవాడలో, 10.01.2025 తేదీలో కర్నూల్ నందు ఉదయం 10.30 గంటల నుండి మద్యాహ్నం 1.00 గంట వరకు వ్యక్తిగతంగా, మరలా మధ్యాహ్నం 2.00 గంటల నుండి సాయంత్రం 4.30 వరకు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా విద్యుత్ వినియోగదారులు తమ అభిప్రాయాలను తెలియజేయవచ్చున్నారు. ప్రకాశం జిల్లా నుంచి ఒంగోల్ సర్కిల్ ఆఫీసు కార్యాలయంనందు ,కందుకూర్ డివిజన్, కనిగిరి డివిజన్, దర్శి డివిజన్, మార్కాపురం డివిజన్ కార్యలయం నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఈ కార్యక్రమంలో పాల్గొని తమ అభిప్రాయాలను మద్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 4.30 లోపు తెలియజేయవచ్చున్నారు. సదరు అభిప్రాయాలను ఏపిఈఆర్సి వెబ్ సైట్ నందు కూడా అప్లోడ్ చేయవచ్చు. వ్యక్తిగతంగా తెలియజేయాలనుకునే వినియోగదారులు ముందుగానే తమ పేర్లను ఏపిఈఆర్సి సెక్రటరీ వారి దగ్గర రిజిస్టర్ చేసుకొని విజయవాడ నందు 7, 8 తేదీలలో కర్నూల్ నందు 10వ తేదీన హాజరై తెలియజేయాలన్నారు. వినియోగదారులందరు ఈ అవకాశాన్ని వినియోగించుకొని తమ అభిప్రాయాలను తెలియజేయాలని ఏపీసీపీడీసీఎల్, ఎస్ఈ కట్టా వెంకటేశ్వర్లు తెలిపారు.

## పలుచోట్ల అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించిన ఫోర్ మెన్ కమిటీ సభ్యులు పందిటి హరీష్





**(షణ్ముఖ వెలుగు, పామూరు, జనవరి 5)**

పట్టణంలోని స్థానిక అయ్యప్ప స్వామి దేవస్థానంలో టిడిపి నాయకులు ఫోర్ మెన్ కమిటీ సభ్యులు పందిటి హరీష్ జన్మదిన సందర్భంగా అయ్యప్ప స్వాములకు భవాని స్వాములకు శివస్వాములకు అన్నదానాన్ని, కనిగిరి లోని వాసవి వృద్ధాశ్రమంలో వృద్ధులకు అన్నదాన నిర్వహించారు. కార్యక్రమంలో అయ్యప్ప స్వామి దేవస్థానం చైర్మన్ గుత్తి రాజా, కావిటి సుబ్బయ్య, ఓగూరి రావు, కంబాల రోశయ్య, వారి కుటుంబ సభ్యులు భక్తులు పాల్గొన్నారు.

## కర్నూలు, ఒంగోలు ప్రధాన రహదారి పై ఏర్పడిన గొయ్యిని పూడ్చిన మానవత సభ్యులు



**(షణ్ముఖ వెలుగు, పొదిలి, జనవరి 5)**

ఇటీవల కురిసిన వర్షాలకు పొదిలిలోని చిన్న బస్టాండ్ సెంటర్ కు దగ్గరలో పండు వైన్స్ షాపుకు ఎదురుగా ప్రమాదకర స్థాయిలో పెద్ద గొయ్యి ఏర్పడింది. అది కనిపించక అనేక మంది మోటారుబైకులు నడిపే వారు ఆ గోతిలో పడి ప్రాణాల మీదకు తెచ్చుకున్న సంఘటనలు కోకొల్లలు. శనివారం ఇద్దరు దంపతులు ఆ గోతిలో పడి గాయలపాలైన విషయాన్ని మానవతా స్వచ్ఛంద సంస్థ దృష్టికి తీసుకురాగా కమిటీ సభ్యులు తక్షణమే స్పందించారు. వెంటనే జెసిబి సాయంతో ఆ గొయ్యిని పూడ్చి మానవత్వాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ కల్లం సుబ్బారెడ్డి, డైరెక్టర్ జి శ్రీను, భ్యుదు షేక్ ఖాదర్ బాషా, యుద్ధం శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

# ఆర్యవైశ్యులకు న్యాయం చేసింది సీఎం చంద్రబాబు ఒక్కరే

గాంధీజీ మున్సిపల్ ఉన్నత పాఠశాలలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్యవైశ్య సంక్షేమ, అభివృద్ధి కార్పొరేషన్ ఛైర్మన్‌గా డూండి రాకేష్ పదవీ బాధ్యతల స్వీకరణ కార్యక్రమం జరిగింది. ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు, మంత్రి సవిత, ఎంపీ కేశినేని చిన్ని, ఎమ్మెల్యేలు కామినేని శ్రీనివాస్, కాలవ శ్రీనివాసులు, తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా డూండి రాకేష్‌ను జీవీ ఆంజనేయులు ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపారు. అనంతరం జీవీ మాట్లాడుతూ డూండీ రాకేష్ లోకేష్ యువగళం పాదయాత్రలో వెన్నంటి ఉండి బాధ్యతగా సేవ చేశారన్నారు. అర్ధరాత్రి కూడా తమకు ఫోన్ చేసి సమన్వయం చేశారని, అంత బాధ్యత, క్రమశిక్షణతో పనిచేసిన వ్యక్తికి పదవి రావడం సంతోషంగా ఉందన్నారు. ఆర్యవైశ్యులంటే పెద్ద కోటీశ్వరులు, లక్షాధికారులనని భావిస్తూ ఉంటారని, కానీ వారిలో వేల కోట్లు ఉన్నవాళ్లు ఉన్నారని, ఇంటి విద్యుత్ బిల్లు కూడా కట్టుకోలేని పరిస్థితితో పాటు ఆకలిబాధతో ఉన్నవాళ్లు కూడా ఉన్నారన్నారు. అందుకే సెంటు భూమి కూడా లేనివాళ్లు ఆర్యవైశ్యుల్లో ఉన్నారని గుర్తించి ఆనాడు సీఎం చంద్రబాబు ఆర్యవైశ్య సంక్షేమ, అభివృద్ధికి రూ.100 కోట్లు కేటాయించారని గుర్తుచేశారు. కానీ ఒక్క అవకాశమంటూ మాయమాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన వాళ్లు ఆర్యవైశ్యులకు ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదని మండిపడ్డారు. ఆర్యవైశ్యులంటేనే దానాల్లో ముందుంటారని, వాసవీ ట్రస్టు ద్వారా ఎంతోమందికి సేవలు అందిస్తున్నారని కొనియాడారు. ఆర్యవైశ్యుల్లో ఉన్న పేద విద్యార్థులకు ఈ కార్పొరేషన్ ద్వారా ఆర్థిక సాయం అందించి చదివిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు.





## టాలెంట్‌టెస్ట్ కేంద్రాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే దామచర్ల

ఆధ్వర్యంలో 5వ తరగతి చదువుతున్న విద్యార్థిని, విద్యార్థులు కోసం నిర్వహిస్తున్న టాలెంట్ టెస్ట్ దామచర్ల నాగసత్యలతతో కలిసి పరీక్ష కేంద్రంను పరిశీలించారు ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్. ఈ సందర్భంగా జనార్దన్ విద్యార్థిని,విద్యార్థులు ,తల్లితండ్రులు ఉద్దేశించి మాట్లాడుతూ ఈరోజు డీ.జే.ఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో 5వ తరగతి చదువుతున్న విద్యార్థిని, విద్యార్థులకు టాలెంట్ టెస్ట్ నిర్వహించడం జరుగుతుందన్నారు. ఇందులో బాగా పరీక్ష రాసిన మొదట 50 మంది విజేతలు అనుకోని వారికి తరవాత చదువులుకు అయ్యే ఖర్చును ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయాలి అనుకోవడం జరిగింది. కానీ ఈరోజు సుమారుగా 1200 మంది హాజరు కావడం జరిగింది. మీ అందరిని చూసాక మరొక్క 50మందిని కలిపి మొత్తం 100 మంది విద్యార్థులకు డీజేర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో వారికి పూర్తిగా అయ్యే ఖర్చు అంత ట్రస్ట్ భరించడం జరుగుతున్నది అన్ని తెలిపారు. తల్లితండ్రులు కూడా పిల్లల విషయాలలో శ్రద్ధ వహించి పిల్లలను బాగా చదివించాలని, చదువే రేపటికి వారికి ఆస్తి అవుతుంది అన్ని తెలిపారు. ఈ కార్యక్రమంలో గోరంట్ల సంస్థల చైర్మన్ గోరంట్ల రవికుమార్, తదితరులు పాల్గొన్నారు.





## రైతుల కడుపు కొట్టి కార్పొరేట్ కంపెనీలకు కట్టబెడుతున్న కేంద్రం విధానాలు

త్వరగా పూర్తి చేయాలని, కొండపి నియోజకవర్గం లోని పాలేరు సంగమేశ్వర ప్రాజెక్టు నిర్మాణ పనులు చేపట్టాలని కోరారు. ఇటీవల జిల్లాలో కురిసిన వర్షాల కారణంగా పంటలు తీవ్రంగా నష్టపోయాయని, వ్యవసాయ అధికారులు పంట నష్ట అంచనాలు తయారు చేసి రైతులను ఆదుకోవాలని కోరారు. ఈ సమావేశంలో రైతు సంఘం నాయకులు రామయ్య, కొండయ్య, బాల్ రెడ్డి, బాలకోటయ్య, వెంకట్రావు, సాంబశివరావు, బాలాజీ రెడ్డి, వాసు,పావులూరి అంజయ్య, ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## ఏకసభ్య కమిషన్ చైర్మన్ రాజీవ్ రంజన్ మిశ్రాను కలిసిన కలెక్టర్ తమీమ్ అన్సారియా



మిశ్రాకి జిల్లా రెవెన్యూ అధికారి చిన ఓబులేసు, ఒంగోలు రెవెన్యూ డివిజనల్ అధికారి లక్ష్మి ప్రసన్న, సోషల్ వెల్ఫేర్ డిడి లక్ష్మా నాయక్, ఎస్సి కార్పొరేషన్ ఈడి అర్జున్ నాయక్ ఘన స్వాగతం పలికి పుష్పగుచ్ఛాలు అందజేశారు.

## విశ్వహిందూ పరిషత్ పిలుపుతో జన సంద్రమైన కేసరపల్లి

### రెండు వేల మందికి పైగా ఒంగోలు నుండి తరలి వెళ్ళిన హిందూ బంధం



**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జనవరి 5)**

మన దీక్ష - ఆలయాల రక్ష అంటూ దీక్షబూని ఆలయాల స్వయం ప్రతిపత్తికి, ఆలయాల్లో అన్యమతస్త ఉద్యోగులను తొలగించాలంటూ నినదిస్తూ ధార్మిక కేంద్రాలైన ఆలయ రక్షణకు ఉద్దేశించిన దేవాదాయ ధర్మాదాయ శాఖ వలన భక్తునికి భగవంతుని దూరం చేస్తున్న అనకొండలాంటి విష సర్పాన్ని తుదముట్టించడానికి విశ్వహిందూ పరిషత్ కేంద్ర ప్రముఖులు మరియు సాధు సంతుల పిలుపు మేరకు 5వ తేది ఆదివారం విజయవాడ గన్నవరం ఎయిర్ పోర్ట్ సమీపంలోని కేసరపల్లి లో ఏర్పాటు చేసిన హైందవ శంఖారావం భహిరంగ సభకు ఒంగోలు నుండి ప్రత్రేకముగా ఏర్పాటు చేసిన 23 బస్సుల ద్వారా, ద్విచక్ర వాహనాలు, కార్ల పై రెండువేల మందికి పైగా హిందూ బంధువులు తరలి వెళ్లారు. విశ్వహిందూ పరిషత్ ప్రాంత సత్సంగ్ ప్రముఖ్ మరియు హైందవ శంఖారావం కన్వీనర్ సోమా సుబ్బారావు, వి.హెచ్.పి వివిధ విభాగ ప్రతినిధుల సమన్వయ నేతృత్వములో వివిధ కళాశాలలు ఏర్పాటు చేసిన బస్సుల ద్వారా విజయవాడకు భారీగా పాల్గొన్నారు. నగరంలోని పలు బస్తీలలో బస్ ప్రముఖుల నియంత్రణలో ఆదివారం ఉదయం 5 గంటలకు హిందూ బంధువులను ఒకదగ్గర చేర్చి విజయవాడ శంఖారావం సభకు తీసుకువెళ్ళారు. మామిడి పాలెం బస్తిలో బస్ ప్రముఖులు రాధ రమణ గుప్తా జంధ్యం, రెడ్డి మల్లిఖార్జున రావు, ధనిశెట్టి రాము నాయుడుల పర్యవేక్షణలో విజయవాడ వెళ్లారు.

## ప్రజా సంకల్ప వేదిక అవినీతి నిరోధక విభాగం

### రాష్ట్ర ఆడిషనల్ సెక్రటరీగా రాబర్ట్ (రోబో)




**(షణ్ముఖ వెలుగు, హనుమంతునిపాడు, జనవరి 5)**

ప్రజా సంకల్ప వేదిక రాష్ట్రస్థాయి కమిటీ ప్రమాణ స్వీకారం కార్యక్రమం ఆదివారం నిర్వహించారు. ఈ కమిటీ అవినీతి నిరోధక విభాగం రాష్ట్ర అదిసనల్ సెక్రటరీగా కొండేపోగు రాబర్ట్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా రోబో మాట్లాడుతూ అన్ని వ్యవస్థలలో అవినీతి విచ్చల విడిగా పెరిగిపోయిందని సామాన్యుడు సమస్యలతో సతతమవుతూ ఉన్నారని ప్రతిదీ లంచంతో ముడిపడి ఉన్నదని వాపోయారు. సమాజంలో పేద ప్రజల సమస్యల పరిష్కారం కోసం ప్రజా సంకల్ప వేదిక పనిచేస్తుందని తెలిపారు. లంచం పుచ్చుకునే ఉద్యోగులపై చట్ట పరంగా పోరాటం చేస్తామని ఈ సందర్భంగా తెలిపారు. ప్రజలను చైత్యవంతులను చేసి ప్రజా పోరాటాలను ప్రజా సంకల్ప వేదిక చేస్తుందన్నారు.

## భూమి ఇన్రా వారి మెగా వెంచర్ ప్రారంభం

### అందుబాటు ధరల్లో పట్టణ ప్రజలు ప్లాట్లు సొంతం చేసుకునే అవకాశం



**(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, జనవరి 5)**

కొడవలూరు మండలం, రేగడి చిలక గ్రామం నందు అందుబాటులో మెగా భూమి ఇన్రా వెంచర్ ఏర్పాటు చేస్తున్నట్లు నిర్వాహకులు ఆదివారం తెలిపారు. నోడ అప్రూవ్డ్ లే అవుట్‌తో ఓపెన్ డ్రైనేజీ సిస్టంతో త్రీ ఫేస్ విద్యుత్ సౌకర్యం, గేటెడ్ కమ్యూనిటీ టౌన్షిప్, త్రాగుటకు వీలైన గ్రౌండ్ వాటర్, బ్యాంకు లోన్ సౌకర్యములతో ప్రజలకు అందుబాటులో వెంచర్ ఏర్పాటు చేశామని వారు తెలిపారు. 100% వాస్తుతో ఆర్చి తోకూడిన ఎంట్రన్స్ గేటు లేఅవుట్లతో అన్ని 40 అడుగుల సిమెంటు రోడ్డు నిర్మాణం, 100% క్లియర్ టైటిల్ తో కూడిన డాక్యుమెంటేషన్, పిల్లల ఆట స్థలానికి పార్కులకు స్థలం కేటాయింపు, రోడ్ల కి ఇరువైపులా ట్రీ గార్డెన్స్ తో కూడిన చెట్ల పెంపకం, లే అవుట్ నందు లైటింగ్ ఏర్పాట్లు, తక్షణమే ఇల్లు కట్టుకునేందుకు అనువైన లేవట్టు, ఫెన్సింగ్ తో కూడిన కాంపౌండ్ వాల్ అందుబాటులోకి తెచ్చామని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ ఎం. కోటేశ్వరరావు, ఎండి కె.శ్రీహరికృష్ణారెడ్డి, దువ్వూరు హజరత్ అయ్యా, సర్పంచ్ శ్రీనివాసులు, రాజారత్నం, రవికుమార్, మునిరత్నం తదితరులు పాల్గొన్నారు. ఈ లేఔట్ ను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకొని తమకు సహకరించాల్సిందిగా వారి విజ్ఞప్తి చేశారు.

# విద్యార్థులు మంచి క్రీడాకారులుగా అభివృద్ధి చెందాలి

### డిఎస్పి శ్రీనివాసులురెడ్డి




**(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, జనవరి 5)**

శుక్రవారం ప్రారంభమైన నారాయణ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ స్పోర్ట్స్ మీట్ ఆదివారంతో ముగిసింది. ఈ ముగింపు కార్యక్రమానికి నెల్లూరు నగర డి.ఎస్.పి. డి శ్రీనివాసులురెడ్డి, నారాయణ విద్యాసంస్థల జనరల్ మేనేజర్ వేమిరెడ్డి విజయభాస్కర్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా డిఎస్పి శ్రీనివాసులు రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు క్రీడలలో కూడా ఉత్సాహంగా పాల్గొని మంచి క్రీడాకారులుగా రాణించాలన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలను ఉన్నత స్థానాల్లో చూసేందుకు ఎంతో కష్టపడి చదివించడం జరుగుతుందన్నారు. నారాయణ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ నాణ్యమైన విద్యతోపాటు ఇటువంటి క్రీడా పోటీలను నిర్వహించి ప్రోత్సహించడం అభినందనీయమన్నారు. ఆటల పోటీలలో పాల్గొనడం ద్వారా మంచి ఆరోగ్యంతో కూడిన క్రమశిక్షణ అలవబడుతుందన్నారు. నారాయణ విద్యాసంస్థల జనరల్ మేనేజర్ వేమిరెడ్డి విజయభాస్కర్ రెడ్డి మాట్లాడుతూ నారాయణ విద్యా సంస్థల్లో చదివే విద్యార్థులను ఉన్నతంగా తీర్చిదిద్దడమే లక్ష్మన్నారు.విద్యార్థులకు క్రీడా పోటీలు ఇతర సామాజిక కార్యక్రమాలలో పాల్గొనేలా ప్రోత్సహిస్తున్నామన్నారు. నారాయణ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ రవివర్మ మాట్లాడుతూ నారాయణ విద్యాసంస్థల జనరల్ మేనేజర్ వేమిరెడ్డి విజయభాస్కర్ రెడ్డి సహకారంతో విద్యార్థులను అన్ని రంగాలలో ఉన్నతంగా ఉండే విధంగా ప్రోత్సహిస్తున్నామన్నారు. అనంతరం డి.ఎస్.పి శ్రీనివాస్ రెడ్డి నారాయణ విద్యాసంస్థల జనరల్ మేనేజర్ విజయభాస్కర్ రెడ్డి చేతుల మీదుగా కబడ్డీ, కోకో, త్రో బాల్ రన్నింగ్ రేస్, తదితర క్రీడా పోటీలలో గెలుపొందిన విజేతలకు మెమెంటో లు ప్రైసలు అందించారు. ఈ కార్యక్రమంలో నారాయణ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ ఆర్ఐ ఆదిశేషయ్య, అన్ని పాఠశాలల ప్రిన్సిపాల్స్, ఉపాధ్యాయులు, వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.








# ఉలవపాడు సరయూస్ మల్టీ స్పెషాలిటీ ఆధ్వర్యంలో
# అలగాయపాలెం నందు ఉచిత మెగా వైద్య శిబిరం



(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, జనవరి 5)



మండల పరిధిలోని అలగాయపాలెం గవర్నమెంట్ స్కూల్ నందు ఆదివారం ఉలవపాడు సరయుస్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించడం జరిగింది. ఈ వైద్య శిబిరం నందు డాక్టర్ రాజేష్ ఉప్పిరెట్ల (జనరల్, డయాబెటిక్ ,ఎమర్జెన్సీ వైద్య నిపుణులు), డాక్టర్ సుస్మిత జోరపల్లి (కాన్పులు, గర్భకోశ వ్యాధి నిపుణులు) పాల్గొని 100 మందికి పైగా రోగుల సమస్యలకు తగిన సలహాలు సూచనలు అందచేసారు. ఈ ఉచిత వైద్య శిబిరానికి వచ్చిన రోగులకు బీపీ,షుగర్ , ఈసీజీ పరీక్షలు ఉచితంగా నిర్వహించి వారికి ఉచితంగా తగిన మందులు కూడా ఉచితంగా పంపిణీ చేయడం జరిగింది. మా సరయూస్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ఆధ్వర్యంలో జరిగిన ఈ ఉచిత వైద్య శిబిరాన్ని విజయవంతం చేసినందుకు అలగాయపాలెం ప్రజలకు మా ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ విధంగానే ప్రతి నెలలో రెండు సార్లు మన ఉలవపాడు మండల మారుమూల గ్రామంలో మా సరయూస్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాలు నిర్వహిస్తామని డాక్టర్ రాజేష్ తెలిపారు.






## గ్రంథాలయంలో చదవటం మాకు ఇష్టం కార్యక్రమం





(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, జనవరి 5)

మండల కేంద్రమైన ఉలవపాడు గ్రంథాలయంలో ఆదివారం గ్రంథాలయ పాలకుడు డి ఆధ్వర్యంలో విద్యార్థులకు చదవడం మాకిష్టం కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో విద్యార్థుల చేత వివిధ రకాల నీతి కథల పుస్తకాలు చదివించడం జరిగింది. ఈ పుస్తకాలు చదవడం వల్ల విద్యార్థులలో మంచి భావనలు నాలెడ్జ్ తిరుగుతుందని విద్యార్థులను తల్లిదండ్రులు గ్రంథాలయాన్ని పంపించడం ద్వారా వారికి మంచి భవిష్యత్తు ఉంటుందని గ్రంథాలయ పాలకుడు డి .కోటేశ్వరరావు తెలియజేశారు. అదేవిధంగా ఉలవపాడు గ్రంథాలయానికి అనుసంధాన మైనటువంటి చాకిచెర్ల గ్రంథాలయంలో లైబ్రరీయన్ రాణమ్మ ఆధ్వర్యంలో చదవటం మాకు ఇష్టం కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది.

## దివ్యాంగ ఉద్యోగులకు ప్రభుత్వ సహకారం ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జనవరి 5)

బికే అపార్ట్మెంట్ వద్ద దివ్యాంగ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం కాల మానిని టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు, ఒంగోలు నియోజకవర్గ ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ చేతుల మీదగా దివ్యాంగ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ మాట్లాడుతూ దివ్యాంగ ప్రభుత్వ ఉద్యోగుల సమస్యల పట్ల ప్రభుత్వము తరఫు నుంచి కావలసిన సహాయ సహకారాలు అందజేసేందుకు అన్ని విధాల కట్టుబడి ఉన్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా దివ్యాంగ ఉద్యోగుల ప్రెసిడెంట్ అబ్బూరి రాము, ఇతర దివ్యాంగ సంఘ నాయకులు గట్లపల్లి సాయి జనార్ధన్, కె కోటేశ్వరరావు, ఏ సురేష్, వి చిరంజీవులు, ఆర్ కోటేశ్వరరావు, యు కోటేశ్వరరావు, కె విజయ, డి శ్రీనివాసరావు, యం రవీంద్రబాబు, యస్ కె అల్లాభక్షు సాహెబ్ పి రమేష్, వై సుబ్బారాయుడు, ఇతరులు పాల్గొన్నారు.

## శంఖారావానికి భారీగా తరలి వెళ్లిన హిందువులు

(షణ్ముఖ వెలుగు, వినుకొండ, జనవరి 5)

హిందు శంఖారావానికి తరలి వెళుతున్న వారికి శాంతి ఆశ్రమం ట్రస్టు, భక్తుల సహాయ సహకారాలతో మంచినీరు, అల్పాహారం, టీ, కాఫీ, ఏర్పాటు చేశారు పూజ్య శ్రీ హిమాలయ గురుదేవులు. విజయవాడలో నేడు జరిగే హిందు శంఖారావం సభకు ఆర్ ఎస్ ఎస్, హిందు ధర్మ ప్రచార పరిషత్ సభ్యులు, మహిళలు, హిందువులు భారీగా తరలి వెళ్లారు. రాయలసీమ, ప్రకాశం జిల్లాల నుంచి వచ్చే హిందు బంధువులకు మండలంలోని విఠంరాజుపల్లి వద్ద శాంతి ఆశ్రమం ట్రస్టు, భక్తుల సహాయ సహకారాలతో పూజ్య శ్రీ హిమాలయ గురుదేవుల ఆధ్వర్యంలో అల్పాహారం ఏర్పాట్లు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హిందూ దేవాలయాలకు స్వయం ప్రతిపత్తి కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జీవీ రమణారావు, పెండేల బ్రదర్స్, పెరుమాళ్ల అమర్నాథ్, నల్లూరి శంకర్, కొప్పురావురి సుధాకర్, వంగపల్లి బ్రహ్మం, శాంతి ఆశ్రమం ట్రస్టు సభ్యులు పాల్గొన్నారు.





# జేసిఐ ఒంగోలు 50వ అధ్యక్షునిగా జేసి ఎంవి సుబ్బారావు, జేపసీ ఒంగోలు చైర్మన్‌గా జెసి వెన్నపూస శ్రీరాములురెడ్డి ప్రమాణ స్వీకారం




(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జనవరి 5)

జేసిఐ ఒంగోలు 50 అధ్యక్షులుగా జేసి ఎం.వి. సుబ్బారావు ప్రమాణ స్వీకారం చేశారు. స్థానిక బచ్చల బాలయ్య కళ్యాణం మండపంలో జరిగిన ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ ముఖ్య అతిథిగా విచ్చేసి జేసిఐ ఒంగోలు వారి 50వ కార్యవర్గాన్ని అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంవీ సుబ్బారావు మంచి వ్యక్తి అని జెసిఐ ఒంగోలుకు తన సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని తెలిపారు. అంతకుముందు 50 వ వార్షికోత్సవ సందర్భంగా స్థానిక హైదర్ క్లబ్ నుంచి బచ్చల బాలయ్య కళ్యాణ మండపం వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో అనేకమంది పూర్వ అధ్యక్షులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు. జే సి ఐ జాతీయ ఉపాధ్యక్షులు వర్మ మాట్లాడుతూ జేసిఐ ఒంగోలు ఎంతో ప్రతిష్ట కలిగిన సంస్థ అని ఈ సంస్థ 50 సంవత్సరాలు వేడుకలు జరుపుకోవాలని నిజంగా ఆనందంగా ఉంది అని తెలిపారు. పూర్వ జాతీయ అధ్యక్షుడు నైనాల రామకృష్ణ నూతన కార్యవర్గాన్ని అభినందించారు. మరొకటి మండవ మురళీకృష్ణ మాట్లాడుతూ సుబ్బారావు మంచి పనులు చేస్తాడని తనకు నమ్మకం ఉందని తెలిపారు. ప్రెసిడెంట్‌గా ప్రమాణ స్వీకారం చేసిన తర్వాత జేసి సుబ్బారావు మాట్లాడుతూ జే సి ఐ కు శాశ్వత భవనం లేదు అని ఎమ్మెల్యే సహకారంతో జేసిఐ ఒంగోలుకు శాశ్వత భవనాన్ని నిర్మించే ఆలోచన చేస్తామని చెప్పారు. వెన్నుపూస శ్రీరాముల రెడ్డి మాట్లాడుతూ జే సి ఐ నగరంలో అనేక మంచి కార్యక్రమాలు చేస్తుందని, ఇది ప్రజలకు ఎప్పుడు మంచి శిక్షణా కార్యక్రమాలు నిర్వహిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జేసిఐ ఒంగోలు ఫౌండర్ నామినేని మోహన్ రావు, వివి రమణ, శేఖర్ బాబు, బొమ్మల శ్రీనివాసరావు, బి ఆంజనేయులు, నందకుమార్ కసిబిసి నాగేశ్వరావు, పవన్ కుమార్, గోపి కిషోర్ ,అద్దంకి శ్రీనివాసరావు, బ్రహ్మయ్య, విష్ణువర్ధన్ రావు, రవికుమార్ వరుణ్ కుమార్ తదితర పూర్వాధ్యక్షులు, సభ్యులు పాల్గొన్నారు. అనంతరం 50 సంవత్సరాల వేడుకలను విష్ణువర్ధన్ శంఖం పూరించి ప్రారంభించారు.




# రాష్ట్ర స్థాయి మాజీ సైనిక సంఘాల నాయకుల సమావేశం విజయవంతం

### బాపట్ల జిల్లా ఎంపీటీసీ తాండ్ర సాంబశివరావు

(షణ్ముఖ వెలుగు, మంగళగిరి, జనవరి 5)

రాష్ట్రంలో ఇప్పటి వరకు ఎన్నిక ద్వారా ఏర్పడిన మాజీ సైనికుల రాష్ట్ర కమిటీ ఏర్పాటు కోసం రాష్ట్ర వ్యాప్త మాజీ సైనిక నాయకులు నడుం బిగించారు. ఆదివారం మంగళగిరి ఏ పి ఎస్ పి 6 త్ బెటాలియన్ కన్వెన్షన్ హాల్ లో మూడవ అతి పెద్ద మాజీ సైనిక నాయకుల సమావేశాన్ని నిర్వహించారు. రాష్ట్ర స్థాయి సమావేశానికి కో ఆర్డినేటర్లుగా వెటరన్ గోవిందరావు, తాండ్ర సాంబశివరావు, కటకం పూర్ణ చంద్ర రావు, సూరెడ్డి శివకుమార్ లు వ్యవహరించారు. ఎంపీటీసీ తాండ్ర మాట్లాడుతూ, ఇప్పుడు కొత్తగా ఏర్పడబోయే రాష్ట్ర స్థాయి మాజీ సైనిక కమిటీ మాజీ సైనికులకు, కుటుంబ సభ్యుల సంక్షేమం కోసం బ్రహ్మాస్త్రం లా పని చేస్తూ భరోసా ఇవ్వటానికి సిద్ధం గా ఉంటుందని తెలిపారు. రాష్ట్రంలో ఏ మాజీ సైనికునికి అన్యాయం జరిగినా వెంటనే స్పందించడానికి అదేవిధంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి అందాల్సిన సంక్షేమ విషయాలపై కూడా ఎప్పటికప్పుడు వాకబు చేస్తూ సరైన నిర్ణయాలు తీసుకునే విధంగా పని చేస్తుంది అని తాండ్ర తెలియ జేశారు. ఈరోజు జరిగిన సమావేశంలో బైలాను ఆమోదించి అడహక్ కమిటీ ఎన్నుకోవటం జరిగిందని తెలిపారు. అడహక్ కమిటీ రాష్ట్ర వ్యాప్త మాజీ సైనికులను సంప్రదించి దీటైన సమర్థత కలిగిన నాయకులతో త్వరలో స్టేట్ అసోసియేషన్ ఏర్పాటు చేయబడుతుందని తాండ్ర తెలిపారు. సమావేశానికి 26 జిల్లాల సైనిక ప్రతినిధులతో పాటు నేషనల్ ఎక్స్ సర్వీస్ మెన్ కో ఆర్డినేషన్ కమిటీ తరపున స్టేట్ ప్రెసిడెంట్ మూర్తి(రిటైర్డ్ డి ఐ జి), టీబీర్ గ్రూప్స్ అధినేత టి భోగేశ్వర రావు, రాష్ట్ర సీనియర్ మాజీ సైనికులు నెప్పల్లీ నాగేశ్వరరావు, అన్నే రామారావు, సుంకర శేషగిరి రావు, అడపా శంకర్, పుట్టా ఆది శేష రెడ్డి, పేరయ్య చౌదరి, విశ్వేశ్వర రావు, శంకర రెడ్డి, శరత్ బాబు, రాముడు, ఏ పి నాయుడు, ఉమా మహేశ్వర రావు చిల్లా వెంకట రెడ్డి తదితరులు పాల్గొన్నారు.






# హైందవ ధర్మ పరిరక్షణలో ప్రతిఒక్కరూ భాగస్వామ్యులు కావాలి

## చీఫ్ విప్ జీవీ

### హైందవ శంఖారావం సభకు వెళ్లిన భక్తులకు ఆహారం, నీరు పంపిణీ చేసిన జీవీ

(షణ్ముఖ వెలుగు, వినుకొండ, జనవరి 5)

హైందవ ధర్మ పరిరక్షణలో ప్రతిఒక్కరూ భాగస్వామ్యం కావాలని, అది అందరి సమిష్టి బాధ్యత అన్నారు ప్రభుత్వ చీఫ్ విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు. అందకోసం ఎవరు ఏ రూపంలో ప్రయత్నం చేసినా సంఘీభావం ప్రకటించడం, మద్దతుగా నిలవడం చేయాలని కోరారు. విజయవాడలో విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో నిర్వహించిన హైందవ శంఖారావం సభకు హిందువులు పెద్దఎత్తున తరలివెళ్లారు. హైందవ శంఖారావం సభకు తరలివెళ్తున్న వారికి విజయవాడ జాతీయ రహదారిపై కాజా టోల్ గేట్ వద్ద ఆంధ్రప్రదేశ్ హైందవ డెవలప్ మెంట్ సొసైటీ, శ్రీ మహాదేవ హిందూ ధర్మపరిరక్షణ సమితి, శ్రీ యోగా విద్య ప్రాణశక్తి ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో ఆహారం, నీరు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రభుత్వ చీఫ్ విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు పాల్గొన్నారు. సభకు వెళ్తున్న హిందువులకు తేనీరు, బిస్కెట్లు, మజ్జిగ, పులిహోర, తాగునీరు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడిన గడిచిన అయిదేళ్లుగా రాష్ట్రంలో విపరీత పరిస్థితులు నెలకొన్నాయని, అవి ఇప్పుడిప్పుడు చక్కబడుతు న్నాయని అన్నారు. మన మతాన్ని ఆచరించడం, పరమతాన్ని గౌరవించడం అన్న స్పృహ పెరిగిన రోజు ఎలాంటి ఇబ్బందులు రావన్నారు.





# భూమి ఇన్ఫ్రా వారి మెగా వెంచర్ ప్రారంభం

### అందుబాటు ధరల్లో పట్టణ ప్రజలు ప్లాట్లు సొంతం చేసుకునే అవకాశం



(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, జనవరి 5)

కొడవలూరు మండలం, రేగడి చిలక గ్రామం నందు అందుబాటులో మెగా భూమి ఇన్ఫ్రా వెంచర్ ఏర్పాటు చేస్తున్నట్లు నిర్వాహకులు ఆదివారం తెలిపారు. నోడ అప్రూవ్డ్ లే అవుట్‌తో ఓపెన్ డ్రైనేజీ సిస్టంతో త్రీ ఫేస్ విద్యుత్ సౌకర్యం, గేటెడ్ కమ్యూనిటీ టౌన్షిప్, త్రాగుటకు వీలైన గ్రౌండ్ వాటర్, బ్యాంకు లోన్ సౌకర్యములతో ప్రజలకు అందుబాటులో వెంచర్ ఏర్పాటు చేశామని వారు తెలిపారు. 100% వాస్తుతో ఆర్చి తోకూడిన ఎంట్రన్స్ గేటు లేఅవుట్లతో అన్ని 40 అడుగుల సిమెంటు రోడ్డు నిర్మాణం, 100% క్లియర్ టైటిల్ తో కూడిన డాక్యుమెంటేషన్, పిల్లల ఆట స్థలానికి పార్కులకు స్థలం కేటాయింపు, రోడ్ల కి ఇరువైపులా ట్రీ గార్డెన్స్ తో కూడిన చెట్ల పెంపకం, లే అవుట్ నందు లైటింగ్ ఏర్పాట్లు, తక్షణమే ఇల్లు కట్టుకునేందుకు అనువైన లేవట్టు, ఫెన్సింగ్ తో కూడిన కాంపౌండ్ వాల్ అందుబాటులోకి తెచ్చామని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ ఎం. కోటేశ్వరరావు, ఎండి కె.శ్రీహరికృష్ణారెడ్డి, దువ్వూరు హజరత్ అయ్యా, సర్పంచ్ శ్రీనివాసులు, రాజారత్నం, రవికుమార్, మునిరత్నం తదితరులు పాల్గొన్నారు. ఈ లేఔట్ ను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకొని తమకు సహకరించాల్సిందిగా వారి విజ్ఞప్తి చేశారు.

# బొల్లాపల్లిలో సోమవారం ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ప్రజా దర్బార్

(షణ్ముఖ వెలుగు, వినుకొండ, జనవరి 5)



ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా సోమవారం బొల్లాపల్లి ఎంపీడీవో కార్యాలయంలో ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు ప్రజా దర్బార్ నిర్వహిస్తున్నట్లు ఆయన కార్యాలయ వర్గాలు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపాయి. సోమవారం బొల్లాపల్లి ఎంపీడీవో కార్యాలయం ఆవరణలో జరగబోయే ఈ కార్యక్రమంలో చీఫ్ విప్ జీవీ నేరుగా ప్రజల నుంచి వినతులు స్వీకరిస్తారని తెలిపారు. ఉదయం 9 గంటల నుంచి 11 గంటల వరకు ప్రజా దర్బార్ జరుగుతుందన్నారు. స్థానిక ప్రజల సమస్యలు తెలుసుకుని అక్కడే తక్షణం పరిష్కార చర్యలు చేపట్టేందుకే ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని బొల్లాపల్లి మండలంలోని అన్నిగ్రామాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. రెవెన్యూ సమస్యలు, శాంతిభద్రతలు, పథకాల అందుబాటులో సమస్యలు సహా ఇబ్బందులను జీవీ దృష్టికి తీసుకుని రావొచ్చని పేర్కొన్నారు. అన్నివిభాగాల అధికారులు కూడా అక్కడే అందుబాటులో ఉంటారని, వెంటనే పరిష్కారాలు చూపిస్తారన్నారు. ప్రజాదర్బార్ కార్యక్రమం అనంతరం బొల్లాపల్లి మండల పరిషత్ సర్వసభ్య సమావేశంలో చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు పాల్గొంటారని తెలిపారు. మండల అభివృద్ధి, చేపట్టాల్సిన పనులపై ప్రజాప్రతినిధులు, శాఖల వారీగా అధికారులతో సమీక్షిస్తారని తెలిపారు.

# ప్రియాంక గాంధీ పై బిజెపి నేత చేసిన వ్యాఖ్యలు అర్థరహితం

### ఖండించిన సయ్యద్ జావీద్ అన్వర్

### రమేష్ బిదూరి బేషరతుగా క్షమాపణలు చెప్పాలి

(షణ్ముఖ వెలుగు, మార్కాపురం టౌన్, జనవరి 5)



ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో అధికార, ప్రతిపక్ష కూటమి నేతల మధ్య మాటలు తూటాల్లా పేలుతున్నాయి. ఈ క్రమంలో బిజెపి సీనియర్ నేత రమేష్ బీదూరి కాంగ్రెస్ అగ్రనేత మహిళ ఎంపీ ప్రియాంక గాంధీ పై వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. బిజెపి నేత రమేష్ భీదూరి వ్యాఖ్యలను కాంగ్రెస్ పార్టీ మార్కాపూర్ నియోజకవర్గ ఇన్చార్జి సయ్యద్ జావిద్ అన్వర్ ఆదివారం న ఒక ప్రకటన లో తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నేత సయ్యద్ జావీద్ అన్వర్ మాట్లాడుతూ మహిళా నేతపై ఇటువంటి అనుచిత వ్యాఖ్యలు చేయడం దురదృష్టకరమని తెలిపారు. బిజెపి నేత రమేష్ బీదూరి భేశరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. భవిష్యత్తులో ఇలాంటి వ్యాఖ్యలు చేయకుండా కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.

# పట్టణ ముత్తవల్లి సంఘం అధ్యక్షులుగా జామియా మసీద్ ముతవల్లి మిర్జా సప్దర్ అలీ బేగ్



(షణ్ముఖ వెలుగు, మార్కాపురం టౌన్, జనవరి 5)

మార్కాపురం పట్టణ ముత్తవల్లి సంఘం అధ్యక్షులుగా జామియా మసీద్ ముతవల్లి మిర్జా సప్దర్ అలీ బేగ్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అదేవిధంగా కార్యదర్శిగా మదీనా మసీద్ ముత్తవల్లి షేక్ కరీముల్లా, సహాయ కార్యదర్శులుగా ఆటోనగర్ మద్ ముతవల్లి షేక్ బాషా, అన్సార్ మసీద్ ముత్తవల్లి మొహమ్మద్, ఉపాధ్యక్షులుగా ఇస్లాంపేట, మక్కా మసీద్‌ల ముత్తవల్లిలు షేక్ మున్న, మహబూబ్ పీరా, కోశాధికారిగా ఇంద్రమ్మ కాలనీ మసీద్ ముత్తవల్లి షేక్ షఫీ, గౌరవ అధ్యక్షులుగా చిన్న మసీద్ ముత్తవల్లి అబ్దుల్ రజాక్, గౌరవ సలహాదారులుగా ఇందిరమ్మ కాలనీ మసీద్, కౌసర్ మసీదుల ముత్తవల్లీలు షేక్ షఫీ ఉల్లా, పల్నాటి రెహమాన్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతన కమిటీకి పట్టణంలోని ముస్లిం సోదరులు, మైనార్టీ నేతలు, వివిధ మసీదుల అభివృద్ధి కమిటీ సభ్యులు అభినందనలు తెలియజేశారు.

# ప్రజా సంకల్ప వేదిక అవినీతి నిరోధక శాఖ రాష్ట జనరల్ సెక్రటరీగా వినుకొండ ప్రకాశం

(షణ్ముఖ వెలుగు, పెద్దారవీడు, జనవరి 5)

పెద్దారవీడు మండలంలోని కంభంపాడు గ్రామానికి చెందిన వినుకొండ ప్రకాశం ప్రజాసంకల్ప వేదిక అవినీతి నిరోధక శాఖ స్టేట్ జనరల్ సెక్రటరీగా ఆదివారం ఎన్నికైనట్లు ఆయన ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా గుంటూరు జిల్లా పరిషత్ కార్యాలయంలో ప్రజా సంకల్ప వేదిక ప్రమాణ స్వీకార కార్యక్రమం నిర్వహించారు. ఈ నేపథ్యంలో స్టేట్ ప్రెసిడెంట్ మదిరె రంగసాయి రెడ్డి ప్రకటించారు. ఈ సందర్భంగా వినుకొండ ప్రకాశం మాట్లాడుతూ ప్రజాసంకల్ప వేదిక అవినీతి నిరోధక శాఖ స్టేట్ జనరల్ సెక్రటరీగా నియమించిన స్టేట్ ప్రెసిడెంట్ మదిరే రంగసాయిరెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ప్రజా సంకల్ప వేదిక రాష్ట్ర ప్రెసిడెంట్ తన మీద నమ్మకం ఉంచి తనకు ఈ పదవి ఇచ్చినందుకు శాయశక్తుల వరకు బలోపేతం చేసి కృషి చేస్తానని ఆయన అన్నారు. ప్రజా సంకల్ప వేదికలో అన్ని విధాలుగా బలోపేతం చేయడమే లక్ష్యంగా ముందుకు సాగుతానన్నారు. తనకు అభినందనలు తెలిపిన ప్రతి ఒక్కరికి పేరు పేరునా కృతజ్ఞతలు తెలుపుతున్నానన్నారు.



# రాష్ట మానవ హక్కుల పరిరక్షణ అధ్యక్షుడుగా డాక్టర్ షేక్ నాయబ్ రసూల్



(షణ్ముఖ వెలుగు, పామూరు, జనవరి 5)

మానవ హక్కుల రాష్ట్ర అధ్యక్షులుగా డాక్టర్ షేక్ నాయబ్ రసూల్‌ను నియమిస్తూ నియామక ఉత్తర్వులను ప్రజా సంకల్ప వేదిక అధ్యక్షులు మధిరె రంగ సాయి రెడ్డి అందజేశారు. ఆదివారం గుంటూరులో జరిగిన ప్రజా సంకల్ప వేదిక రాష్ట్ర నూతన కార్యవర్గ సభ్యుల ప్రమాణ స్వీకార మహోత్సవ సందర్భంగా నూతన కమిటీని రాష్ట్ర అధ్యక్షులు మధిరె రంగసాయిరెడ్డి అధ్యక్షతన రాష్ట్రంలోని ప్రజా చైతన్య విభాగం, ప్రజా సమస్యల విభాగం, మానవ హక్కుల పరిరక్షణ విభాగం, అవినీతి నిరోధక విభాగం, సమాచార హక్కు చట్టం విభాగం, న్యాయ విభాగం, మీడియా , జర్నలిజం విభాగాల్లో రాష్ట్ర అధ్యక్షులు, కార్యవర్గ సభ్యులను నియమించారు. ఆయా శాఖలకు సంబంధించి కార్యవర్గ సభ్యులను నియమించి పత్రాలను అందజేశారు. వీరి పదవి కాలం 2 సంవత్సరాల పాటు కొనసాగుతుందని ఆయన తెలిపారు. ప్రజా సంకల్ప వేదిక ఆర్గనైజేషన్ 2021న రిజిస్ట్రేషన్ కాబడిందని, అలాగే నీతి ఆయోగ్‌లో నమోదు కాబడిందని తెలిపారు. ప్రజాసేవే లక్ష్యంగా ప్రజాసంకల్ప వేదిక అందులోని విభాగాలు ఆయా ప్రాంతాలలో పనిచేస్తాయని తెలిపారు.


# వైసిపి నాయకులు సందాని భాషా కుమార్తె వివాహానికి హాజరైన

### మాజీ ఎమ్మెల్యే మేకపాటి, ఎమ్మెల్సీ పర్వతరెడ్డి



(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, జనవరి 5)

నెల్లూరు కేజీకే కళ్యాణ మండపంలో వైసిపి నాయకులు సందాని భాషా కుమార్తె వివాహానికి మాజీ ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డితో కలిసి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నెల్లూరు సిటీ నియోజకవర్గ ఇన్ చార్జ్, ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు.



# ప్రభుత్వ పథకాలు సద్వినియోగం చేసుకోవాలి

## ఎస్సీ కులాల ఉప వర్గీకరణ ఏకసభ్య కమిషన్ చైర్మన్ రాజీవ్ రంజన్ మిశ్రా



(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, జనవరి 5)

ఉమ్మడిగా సాగుచేసిన పంటను సరైన ధరకు అమ్ముకునేందుకు ప్రభుత్వం అందజేస్తున్న వివిధ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఎస్సీ రైతులతో ఎస్సీ కులాల ఉప వర్గీకరణ ఏకసభ్య కమిషన్ చైర్మన్ రాజీవ్ రంజన్ మిశ్రా అన్నారు. ఆదివారం ఏఎస్ పేట మండలం అనుమసముద్రం గ్రామంలో సిజెఎఫ్ఎస్ భూములను ఆయన పరిశీలించి అక్కడి ఎస్సి రైతులతో ముఖాముఖి మాట్లాడారు. దాదాపు 13 ఏళ్ల క్రితం బీడుగా ఉన్న 250 ఎకరాల పొలాలు నేడు మామిడి, సపోట, నేరేడు తదితర పంటలతో కళకళలాడుతున్న వైనం, ఆయా రైతుల విజయగాధను నేరుగా వారి ద్వారా తెలుసుకున్నారు. ఉపాధి హామీ పథకమును పూర్తిగా సద్వినియోగం చేసుకున్నామని రైతులు తెలిపారు. అయితే పండించిన పంట ను సరైన ధరకు అమ్ముకోగలిగితేనే వారి కష్టార్జితానికి విలువ దక్కుతుందని కమిషన్ వారన్నారు. వ్యాపారుల చేతిలో మోసపోకుండా ప్రభుత్వం అందజేస్తున్న వివిధ పథకాల ద్వారా ఆర్థికంగా ఎదగాలని సూచించారు. అనంతరం వారి సొంత ఇంటి గురించి, ఆర్థిక స్థితిగతుల గురించి విచారించారు. ఈ సందర్భంగా వారి పర్యటనకు గుర్తుగా నేరేడు మొక్కను నాటారు. ఈ పర్యటనలో ఆత్మకూరు ఆర్డీఓ పావని, ఏపీఎంఐపి పిడి శ్రీనివాసులు, సోషల్ వెల్ఫేర్ డిడి శోభారాణి, తదితరులు పాల్గొన్నారు.





# శంఖారావానికి భారీగా తరలి వెళ్లిన హిందువులు





(షణ్ముఖ వెలుగు, వినుకొండ, జనవరి 5)

హిందు శంఖారావానికి తరలి వెళుతున్న వారికి శాంతి ఆశ్రమం ట్రస్టు, భక్తుల సహాయ సహకారాలతో మంచినీరు, అల్పాహారం, టీ, కాఫీ, ఏర్పాటు చేశారు పూజ్య శ్రీ హిమాలయ గురుదేవులు. విజయవాడలో నేడు జరిగే హిందు శంఖారావం సభకు ఆర్ ఎస్ ఎస్, హిందు ధర్మ ప్రచార పరిషత్ సభ్యులు, మహిళలు, హిందువులు భారీగా తరలి వెళ్లారు. రాయలసీమ, ప్రకాశం జిల్లాల నుంచి వచ్చే హిందు బంధువులకు మండలంలోని విఠంరాజుపల్లి వద్ద శాంతి ఆశ్రమం ట్రస్టు, భక్తుల సహాయ సహకారాలతో పూజ్య శ్రీ హిమాలయ గురుదేవుల ఆధ్వర్యంలో అల్పాహారం ఏర్పాట్లు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హిందూ దేవాలయాలకు స్వయం ప్రతిపత్తి కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జీవీ రమణారావు, పెండేల బ్రదర్స్, పెరుమాళ్ల అమర్నాథ్, నల్లూరి శంకర్, కొప్పురావురి సుధాకర్, వంగపల్లి బ్రహ్మం, శాంతి ఆశ్రమం ట్రస్టు సభ్యులు పాల్గొన్నారు.

# పక్షవాతంతో బాధపడుతున్న వ్యక్తికి ఆర్థిక సాయం చేసిన టిడిపి నాయకులు



(షణ్ముఖ వెలుగు, పామూరు, జనవరి 5)

పట్టణంలోని ఇరువురు రోడ్డులో నివాస ఉంటున్న కరీం భాష కొంతకాలంగా పక్షవాతంతో మంచం బాట పట్టారు ఆ విషయం తెలుసుకున్న టిడిపి నాయకులు వ్యవసాయ మార్కెట్ చైర్మన్ యారవ శ్రీనివాసులు దృష్టికి తీసుకెళ్లగా వారు సానుకూలంగా స్పందించి టిడిపి నాయకులు అందరితో కలిసి రూ.50,000 ఆర్థిక సహాయం ఆదివారం వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు ఖాజా రంతుల్లా, మాజీ ఏఎంసీ డైరెక్టర్ మౌలాలి , వార్డ్ మెంబర్ పిడుగు శ్రీనివాసులు ,ఆర్ఆర్ రఫీ ,వాయినేని రాఘవ, గుత్తి మహేష్, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

# 42వ డివిజన్ వైసిపి నాయకులు అబ్దుల్ మస్తాన్‌ని పరామర్శించిన ఎమ్మెల్సీ పర్వతరెడ్డి

(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, జనవరి 5)

ఇటీవల గుండె సంబంధిత అనారోగ్యానికి గురైన 42వ డివిజన్ వైసిపి నాయకులు అబ్దుల్ మస్తాన్‌ని నెల్లూరు లోని వారి నివాసానికి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నెల్లూరు నగర నియోజకవర్గ ఇన్చార్జ్, ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి వెళ్లి పరామర్శించారు. ఈ సందర్భంగా అబ్దుల్ మస్తాన్ ఆరోగ్య పరిస్థితి గురించి చంద్రశేఖర్ రెడ్డి అడిగి తెలుసుకున్నారు. అబ్దుల్ మస్తాన్ త్వరగా కోలుకోవాలని ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి ఆకాంక్షించారు. చంద్రశేఖర్ రెడ్డి వెంట ఈ కార్యక్రమంలో మైనార్టీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు హంజా హుస్సేన్, వైసీపీ జిల్లా మైనార్టీ అధ్యక్షులు సిద్ధిక్, వైసీపీ యువజన విభాగం అధ్యక్షులు నాగార్జున, వైసిపి జిల్లా పార్టీ కార్యదర్శి జహీద్, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.





# సనాతన ధర్మ పరిరక్షణ కోసం హైందవ శంఖారావం సభ






(షణ్ముఖ వెలుగు, పొదిలి, జనవరి 5)

ఆదివారం సాయంత్రం విజయవాడలో నిర్వహించిన హైందవ శంఖారావం సభకు పొదిలి పట్టణం సమీప గ్రామాల నుంచి ఆర్ఎస్ఎస్, విశ్వహిందూ పరిషత్ బిజెపి సభ్యులే కాకుండా దేశం - ధర్మం రక్షణ కోసం దేశభక్తి భావంతో దాదాపు 25 బస్సులలోనే కాకుండా తమ సొంత వాహనాలలో గన్నవరం సమీపంలో నిర్వహించిన హైందవ శంఖారావం సభకు భారీగా ప్రజలు తరలి వెళ్లారు. ముందుగా ఆదివారం ఉదయం 6 గంటలకు పొదిలి పట్టణ నిర్మ మహేశ్వరస్వామి దేవాలయం దగ్గర బిజెపి జిల్లా అధికార ప్రతినిధి బెల్లంకొండ విజయలక్ష్మి, బిజెపి సీనియర్ నాయకులు మువ్వల పార్థసారధి శంఖారావం సదస్సుకు జండా ఊపి బస్సులను దిగ్విజయంగా విజయవాడకు పంపించారు. ఈ కార్యక్రమంలో గునుపూడి మధుసూదన్ రావు, యక్కలి శేషగిరిరావు, యాదాల సుబ్బారావు, వెన్నెల శ్రీనివాసులు, ఒగ్గు వెంకట్రావు, మాజీ ఎంపీపీ యర్రమోతు శ్రీనివాసులు, పట్టణ ప్రముఖ న్యాయవాది రమణ కిషోర్, ఒగ్గు వెంకట్రామయ్య, మేడా నరసింహారావు, కారంశెట్టి హరికృష్ణ, సామి సీతారామ గుప్తా, సామి బాల శ్రీనివాసులు, పువ్వాడ నారాయణ, సూరెడ్డి శ్రీనివాసరెడ్డి, కిరణ్, యుద్ధం మహేష్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా బిజెపి అధికార ప్రతినిధి బెల్లంకొండ విజయలక్ష్మి మాట్లాడుతూ ఈ సభలో ప్రసంగించు గొప్ప వ్యక్తులు, మహానుభావుల ఉపన్యాసాలు విశ్వమానవ కళ్యాణం కోసం, సనాతన ధర్మ పరిరక్షణకు, భావితరాల కోసం, సంస్కృతి సాంప్రదాయాల పరి రక్షణకు ఎంతో ఉపయోగపడుతుందన్నారు. జిల్లా బిజెపి అధ్యక్షుడు పీవీ శివారెడ్డి మాట్లాడుతూ దేశం, ధర్మం కోసం చైతన్యవంతులై ప్రజలు లక్షల సంఖ్యలో హైందవ శంఖారావం సభకు తరలివచ్చారన్నారు.






# గిరిజనుల అభివృద్ధి నా లక్ష్యం సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి

(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, జనవరి 5)

సమాజంలో అట్టడుగు స్థాయిలో ఉండే గిరిజనుల అభివృద్ధి కి తొలి ప్రాధాన్యత ఇస్తానని సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి తెలిపారు. ఆయన ఆదివారం మీడియాతో మాట్లాడుతూ ఇప్పటికీ కొంతమంది గిరిజనులకు తన నియోజకవర్గంలో ఆధార్ కార్డులు లేవు అన్నారు. అలాగే ప్రభుత్వ సంక్షేమ పథకాలు ద్వారా వారు లబ్ధి పొందడం లేదన్నారు. తన నియోజకవర్గ పరిధిలోని గిరిజనుల అభ్యున్నతికి తన ఎల్లవేళ కృషి చేస్తానని ఆయన తెలిపారు. సర్వేపల్లి-దేగపూడి కాలువను పూర్తి చేసేందుకు ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉందన్నారు. అసంపూర్తిగా ఆగిపోయి ఉన్న దక్షిణ కాలవ పనులను తిరిగి ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు.





తన నియోజకవర్గంలోని కమ్మ పాలెం వద్ద ఉన్న ఉప్పటేరు బ్రిడ్జిపై నిర్మాణం పనులు మొదలు పెడుతున్నామని ఆయన తెలిపారు. సర్వేపల్లి రిజర్వాయర్ ఆధునికరించి వ్యవసాయం, పరిశ్రమలకు మరింత సహకారం అందిస్తామన్నారు. కృష్ణపట్నం ద్వారా మరిన్ని పరిశ్రమలకు ఏర్పాటుకు కృషి చేస్తామన్నారు. తన నియోజకవర్గ పరిధిలోని పల్లెల్లో సిమెంటు రోడ్లు వేసే విధంగా ప్రణాళికలు రూపొందిస్తున్నామన్నారు. నియోజకవర్గ పరిధిలోని పొదలకూరులో డయాబెటిస్ సెంటర్ ను ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తానని తెలిపారు. కోడూరు బీచ్ ను పర్యాటకంగా అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానని ఆయన తెలిపారు. నిర్ణీత గడువులోనే సమస్యలను ఆన్లైన్లో చేయించుకోవడంతో పాటు నిర్ణయిత గడువుల్లోనే పరిష్కరించేందుకు చర్యలు చేపడతానని ఆయన తెలిపారు.

# ముస్లిం పండితుల వారసత్వాన్ని పునరుద్ధరించాలి

**(షణ్ముఖ వెలుగు, యర్రగొండపాలెం ఇన్‌ఛార్జి, జనవరి 5)**

గర్ల్స్ ఇస్లామిక్ ఆర్గనైజేషన్ ఆఫ్ ఇండియా మహిళల సాధికారత రాష్ట్రవ్యాప్త ఉద్యమంలో భాగంగా యర్రగొండపాలెం పట్టణంలోని జిఐఓ కార్యాలయంలో ఆదివారం జిల్లా సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా జిఐఓ రాష్ట్ర తర్బియా కార్యదర్శి సయిదా మర్యమ్ పాల్గొని మరిచిపోయిన ముస్లిం పండితుల వారసత్వాన్ని పునరుద్ధరించాలి అనే అంశంపై మాట్లాడుతూ ఈ పండితుల పరిశోధనలు మరియు ఆవిష్కరణలు ఆధునిక శాస్త్రం, సాంకేతికతకు మూల స్థంభాలుగా నిలిచాయి. అయితే కాలక్రమంలో ఈ వారసత్వం కొంతమంది దృష్టికి మాత్రమే పరిమితమైంది. ఇప్పుడు ఈ వారసత్వాన్ని తిరిగి వెలుగులోకి తీసుకురావడం మన బాధ్యత. ముస్లిం పండితుల జ్ఞానాన్ని యువతకు చేరువ చేయడం ద్వారా, మన సమాజం వారి కృషి నుంచి ప్రేరణ పొందుతుంది. ఇది కేవలం గౌరవం చూపే చర్య మాత్రమే కాదు, భవిష్యత్ తరాలకు ఒక విలువైన బోధన కూడా. ఈ పునరుద్ధరణ మన సంస్కృతి మరియు విజ్ఞానాన్ని మరింత బలపరుస్తుంది అని అన్నారు. మరియు పట్టణ అధ్యక్షురాలు ఉమామ మాట్లాడుతూ గర్ల్స్ ఇస్లామిక్ ఆర్గనైజేషన్ ఆఫ్ ఇండియా (జిఐఓ) అనేది యువ ముస్లిమ్ మహిళల కోసం ప్రత్యేకంగా స్థాపించబడిన ఒక సంస్థ. 1984లో ప్రారంభమైన ఈ సంస్థ, విద్య, ఆత్మవిశ్వాసం మరియు నైతిక విలువలతో సమాజ నిర్మాణానికి పని చేస్తోంది. జిఐఓ లక్ష్యం ముస్లిమ్ యువతులలో వ్యక్తిత్వ వికాసం కలిగించడం మరియు సమాజ సేవ కోసం వారి సామర్థ్యాలను పెంపొందించడం. జీఐఓ ముఖ్యంగా విద్యను ప్రోత్సహించడంలో మరియు యువతులకు శ్రేయోభిలాషిని కావడంలో కీలక పాత్ర పోషిస్తోంది. ఇది కేవలం ముస్లిమ్ మహిళల కోసం కాకుండా సమాజంలోని ప్రతి వ్యక్తికి సామాజిక, నైతిక విలువలపై అవగాహన కల్పిస్తోంది. ఇస్లామిక్ స్ఫూర్తితో నడిచే ఈ సంస్థ, ముస్లిమ్ మహిళలను సమాజంలో మార్పు తెచ్చే నాయకులుగా తయారు చేయడం, వారి హక్కులను రక్షించడం, మరియు సమగ్ర వికాసానికి పని చేయడం లక్ష్యంగా పెట్టుకుంది. మన సమాజం పురోగమించడానికి ఇలాంటి సంస్థలు అవసరం. ప్రతి ఒక్కరూ జిఐఓ విజన్‌లో భాగస్వాములు కావడం ద్వారా మంచి సమాజాన్ని నిర్మించేందుకు తోడ్పడాలి అని అన్నారు. పాలస్తీనా లో జరుగుతున్నటువంటి సంఘటన గురించి అందరూ తెలుసుకునేలా సన్నివేశాలను చిత్రీకరించారు. అనంతరం పిల్లలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిఐఓ సభ్యులు, కార్యకర్తలు పాల్గొన్నారు.











# ఈగలపాడులో మెడికల్ క్యాంపు

## ఆకస్మిక తనిఖీ చేసిన డీఎంహెచ్‌వో టి వెంకటేశ్వర్లు, డీఎంవో శ్రావణకుమార్








**(షణ్ముఖ వెలుగు, పొదిలి, జనవరి 5)**

పొదిలి మండలం ఈగలపాడులో జ్వరాలు, కీళ్ళ నొప్పులు ఉండటంతో ఆదివారం ఉప్పలపాడు పీహెచ్‌సీ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సుగుణకుమార్ ఆధ్వర్యంలో మెడికల్ క్యాంపు నిర్వహించారు. మెడికల్ క్యాంపును డీఎంహెచ్‌వో టి.వెంకటేశ్వర్లు, జిల్లా మలేరియా అధికారి శ్రవణ్ కుమార్‌లు పరిశీలించారు. ఈ సందర్భంగా మెడికల్ క్యాంప్‌లో భాగంగా ఉప్పలపాడు వైద్యులు డాక్టర్ టి సుగుణ కుమార్, చందలూరు పీహెచ్‌సీ డాక్టర్ బ్లెస్సి, డాక్టర్ శ్రీనివాసరావులు, ఉప్పలపాడు ఆరోగ్య సిబ్బంది గ్రామంలోని ఇంటింటా తిరిగి ఫీవర్ సర్వే చేశారు. మొత్తం 365 గృహాలను సర్వే చేయగా 9 మంది జ్వరం, కీళ్ల నొప్పులతో బాధపడుతున్నట్లు గుర్తించారు. వారి రక్త నమూనాలను సేకరించి ఒంగోలు ప్రభుత్వ ఆసుపత్రి ల్యాబ్‌కు పంపినట్లు వైద్యుస్త్రఅల తెలిపారు. అనంతరం ప్రాథమిక పరీక్షలు అయినా డెంగ్యూ, మలేరియా టెస్టులు చేసి మందులను పంపిణి చేశారు. అదే విధంగా గ్రామంలో నీటి పరీక్షలను చేశారు. గ్రామంలో లార్వా సర్వే చేసి, మురికి నీటి కాలువల వద్ద, రోడ్డుపై నీటి గుంటల వద్ద అబేట్ పిచికారి చేశారు.సాయంత్రం సమయంలో పంచాయతీ కార్యదర్శి పవనకుమార్, సర్పంచ్ ఆధ్వర్యంలో ఫాగింగ్ చేశారు. కార్యక్రమంలో ఏఎంవో పి శ్రీనివాసరావు, సబ్ యూనిట్ ఆఫీసర్లు కే కృష్ణ, ఎన్ బసవరెడ్డి, హెచ్‌వీ మెరినా, ల్యాబ్ టెక్నీషియన్‌లు ఏడుకొండలు, వసంతకుమార్, హెల్త్ అసిస్టెంట్‌లు ఎల్ శ్రీనివాసరెడ్డి, నరసారెడ్డి, ఏఎన్‌ఎంలు పాల్గొన్నారు.




# సపక్ తక్రా జిల్లా జట్టు ఎంపిక

**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జనవరి 5)**

స్థానిక డాక్టర్ పి ఆనంద్ డిఎస్‌ఏ మినీ స్టేడియం నందు బాల, బాలికల ఎంపిక పోటీలు నిర్వహించారు. వివిధ ప్రాంతాల నుండి 50 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. వీరిలో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను ఎంపిక చేశారు. మీరు ఈ నెల 17, 18 తేదీలలో ప్రకాశం జిల్లాలో పొదిలిలో 28వ రాష్ట్రస్థాయి తక్రా పోటీలలో పాల్గొంటారని, ప్రెసిడెంట్ వై.సురేష్ కుమార్, చైర్మన్ డాక్టర్ కృష్ణ సాయి, జిల్లా కార్యదర్శి డి రవి ప్రసాద్ అభినందించారు. బాలికల విభాగంలో మధులత, ప్రహర్షిని, జాహ్నవి, మేఘన, బ్రాహ్మణి, బాలుర విభాగంలో అజయ్ కుమార్, శివకుమార్, జ్యోతినాథ్, గురు శేఖర్, శివ గురుబ్రహ్మం పాల్గొన్నారు.ఆదివారం సాయంత్రం విజయవాడలో నిర్వహించిన హైందవ శంఖారావం సభకు పొదిలి పట్టణం సమీప గ్రామాల నుంచి ఆర్‌ఎస్‌ఎస్, విశ్వహిందూ పరిషత్ బిజెపి సభ్యులే కాకుండా దేశం – ధర్మం రక్షణ కోసం దేశభక్తి భావంతో దాదాపు 25 బస్సులలోనే కాకుండా తమ సొంత వాహనాలలో గన్నవరం సమీపంలో నిర్వహించిన హైందవ శంఖారావం సభకు భారీగా ప్రజలు తరలి వెళ్లారు. ముందుగా ఆదివారం ఉదయం 6 గంటలకు పొదిలి పట్టణ నిర్మ మహేశ్వరస్వామి దేవాలయం దగ్గర బిజెపి జిల్లా అధికార ప్రతినిధి బెల్లంకొండ విజయలక్ష్మి, బిజెపి సీనియర్ నాయకులు మువ్వల పార్థసారధి శంఖారావం సదస్సుకు జండా ఊపి బస్సులను దిగ్విజయంగా విజయవాడకు పంపించారు. ఈ కార్యక్రమంలో గునుపూడి మధుసూదన్ రావు, యక్కలి శేషగిరిరావు, యాదాల సుబ్బారావు, వెన్నెల శ్రీనివాసులు, ఒగ్గు వెంకట్రావు, మాజీ ఎంపీపీ యర్రమోతు శ్రీనివాసులు, పట్టణ ప్రముఖ న్యాయవాది రమణ కిషోర్, ఒగ్గు వెంకట్రామయ్య, మేడా నరసింహారావు, కారంశెట్టి హరికృష్ణ, సామి సీతారామ గుప్తా, సామి బాల శ్రీనివాసులు, పువ్వాడ నారాయణ, సూరెడ్డి శ్రీనివాసరెడ్డి, కిరణ్, యుద్ధం మహేష్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా బిజెపి అధికార ప్రతినిధి బెల్లంకొండ విజయలక్ష్మి మాట్లాడుతూ ఈ సభలో ప్రసంగించు గొప్ప వ్యక్తులు, మహానుభావుల ఉపన్యాసాలు విశ్వమానవ కళ్యాణం కోసం, సనాతన ధర్మ పరిరక్షణకు, భావితరాల కోసం, సంస్కృతి సాంప్రదాయాల పరి రక్షణకు ఎంతో ఉపయోగపడుతుందన్నారు. జిల్లా బిజెపి అధ్యక్షుడు పీవీ శివారెడ్డి మాట్లాడుతూ దేశం, ధర్మం కోసం చైతన్యవంతులై ప్రజలు లక్షల సంఖ్యలో హైందవ శంఖారావం సభకు తరలివచ్చారన్నారు.



# పట్టణ ముత్తవల్లి సంఘం అధ్యక్షులుగా జామియా మసీద్ ముతవల్లి మిర్జా సఫ్దర్ అలీ బేగ్



**(షణ్ముఖ వెలుగు, మార్కాపురం టౌన్, జనవరి 5)**

మార్కాపురం పట్టణ ముత్తవల్లి సంఘం అధ్యక్షులుగా జామియా మసీద్ ముతవల్లి మిర్జా సఫ్దర్ అలీ బేగ్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అదేవిధంగా కార్యదర్శిగా మదీనా మసీద్ ముత్తవల్లి షేక్ కరీముల్లా, సహాయ కార్యదర్శులుగా ఆటోనగర్ మద్ ముతవల్లి షేక్ బాషా, అన్సార్ మసీద్ ముత్తవల్లి మొహమ్మద్, ఉపాధ్యక్షులుగా ఇస్లాంపేట, మక్కా మసీద్‌ల ముత్తవల్లిలు షేక్ మున్న, మహబూబ్ పీరా, కోశాధికారిగా ఇంద్రమ్మ కాలనీ మసీద్ ముత్తవల్లి షేక్ షఫీ, గౌరవ అధ్యక్షులుగా చిన్న మసీద్ ముత్తవల్లి అబ్దుల్ రజాక్, గౌరవ సలహాదారులుగా ఇందిరమ్మ కాలనీ మసీద్, కౌసర్ మసీదుల ముత్తవల్లీలు షేక్ షఫీ ఉల్లా, పల్నాటి రెహమాన్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతన కమిటీకి పట్టణంలోని ముస్లిం సోదరులు, మైనార్టీ నేతలు, వివిధ మసీదుల అభివృద్ధి కమిటీ సభ్యులు అభినందనలు తెలియజేశారు.

# సంక్రాంతి నాటికి గ్రామీణ రహదారులకు సరికొత్త సొబగులు

## మంత్రి ఆనం రామనారాయణరెడ్డి

## ఆత్మకూరు నియోజకవర్గంలో శరవేగంగా అభివృద్ధి పనులు


## నెల్లూరులోని క్యాంపు కార్యాలయంలో పంచాయతీరాజ్ అధికారులు, ఎంపీడీవోలతో ప్రత్యేకంగా సమావేశమైన మంత్రి ఆనం



**(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, జనవరి 5)**

ఆత్మకూరు నియోజకవర్గంలో మొదటి విడతగా 199 సిమెంట్ రోడ్లను రూ. 10.34 కోట్లతో మంజూరు చేసి ఇప్పటివరకు 143 రహదారులను పూర్తిస్థాయిలో నిర్మించగా, మిగిలిన రహదారి నిర్మాణాలను కూడా త్వరగా పూర్తిచేసి సంక్రాంతి పండుగ అనంతరం ప్రారంభోత్సవాలు చేసి పల్లెల్లో రహదారులను అందంగా ముస్తాబు చేస్తామని మంత్రి ఆనం రామనారాయణరెడ్డి తెలిపారు. ఆత్మకూరు నియోజకవర్గం లో రూ. 10.20 కోట్లతో నూతనంగా మరిన్ని సిమెంట్ రోడ్లను మంజూరు చేశాం... ప్రత్యేక కార్యాచరణతో సిమెంట్ రోడ్లను వేగంగా పూర్తి చేస్తామని మంత్రి ఆనం తెలిపారు. నియోజకవర్గంలోని 10 సోషల్ వెల్ఫేర్ హాస్టళ్లకు రూ. 2.66 కోట్లతో పూర్తిస్థాయిలో అన్ని మౌలిక వసతులతో పునర్నిర్మాణం చేపట్టి దళిత విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు కృషి చేస్తున్నామని మంత్రి ఆనం తెలిపారు. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి లక్ష్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని ఎన్డీఏ కూటమి ప్రభుత్వం పంచాయతీరాజ్ శాఖ మంత్రి డిప్యూటీ చీఫ్ మినిస్టర్ పవన్ కళ్యాణ్ సారథ్యంలో అభివృద్ధి పనులను పెద్దఎత్తున చేపడుతున్నామని మంత్రి ఆనం రామనారాయణరెడ్డి తెలిపారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా అభివృద్ధి, సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తూ ముందుకు సాగుతున్నామని మంత్రి ఆనం రామనారాయణరెడ్డి తెలిపారు.

# ఘనంగా సిపిఐ వందేళ్ల పండుగ



**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జనవరి 5)**

సిపిఐ ఆవిర్భవించి వందేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా ఒంగోలు నగర పరిధిలోని ముక్తినూతలపాడు గ్రామంలో సిపిఐ జెండాను సిపిఐ సీనియర్ నాయకులు ఉప్పుటూరి ప్రకాశరావు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం, కార్మికుల కోసం నిత్యం పోరాడే పార్టీ సిపిఐ అన్నారు. సిపిఐ పోరాటాల ద్వారా దేశవ్యాప్తంగా లక్షలాది మంది పేదలకు భూ పంపిణీ జరిగిందన్నారు.భూ సీలింగ్ చట్టం సిపిఐ పోరాటాల ఫలితం అన్నారు. కూలి రేట్లు పెంపులో, దళితులకు తాగునీటి పోరాటాలలో, రైతాంగ పోరాటాలలో, కార్మికుల పోరాటాలలో సిపిఐ పేదలకు ఎల్లప్పుడూ అండగా నిలిచి పని చేసిందన్నారు. దేశ స్వతంత్రం కోసం ఏర్పడిన పార్టీ సిపిఐ అన్నారు. కార్యక్రమంలో సిపిఐ నాయకులు బోడపాటి సుబ్బారావు, సూదనగుంట శ్రీను, ప్రతాప్, ఆర్ల పూర్ణ, వెంకట్రావు, తదితరులు పాల్గొన్నారు.

On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT 51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN : 523225. Mobile : 9494177939, RNI : APTEL/2023/89152, e-mail : rkreport9@gmail.com. E-Paper : shanmukhavelugu.com